vaarthapatrika.com

# వార్తపత్రిక

జాతీయ తెలుగు దినపత్రిక

vaarthapatrika.com / epaper.vaarthapatrika.com

TS-02-0297488

విలేకరులు కావలెను

వార్తపత్రిక

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న వార్తపత్రిక దినపత్రికలో బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయిల్లో ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 9490617567- 87903 15659


ఎడిటర్ : మరే చిన్నబాబు తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 60 సోమవారం , మార్చి 30, 2026 , పేజీలు -08 వెల : 2 /-

## గుజరాత్‌లో దళితులపై కక్ష: రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, మార్చి 29:** గుజరాత్‌లో బిజెపి ప్రభుత్వ హయాంలో దళితుల అణచివేత ఎక్కువ అయిందని కాంగ్రెస్ నేత, ఎంపి రాహుల్ గాంధీ విమర్శించారు. బిజెపి సంకుచితవాదంతో విద్వేషకర వాతావరణం నెలకొంది. దళితులు, ఆదివాసీ వర్గాలపై దాడులు , వారిపట్ల వివక్ష పెరుగుతోందని అన్నారు. మిగతా2లో...

## భారత్‌కు మరో రెండు ఎల్‌పీజీ నౌకలు!



**న్యూఢిల్లీ,మార్చి 29:**దేశంలో ఇంధన భద్రతను బలోపేతం చేసేందుకు కేంద్రం కీలక చర్యలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో ఎల్పీజీ సరఫరా పెంపుపై దృష్టి సారించింది.భారతదేశంలో ఎల్పీజీ నిల్వలను పెంచే లక్ష్యంతో పెట్రోలియం ఉత్పత్తులను తరలిస్తున్న మరో రెండు ఇంధన నౌకలు హార్ముజ్ జలసంధి నుంచి బయలుదేరినట్లు సమాచారం. పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా, మిగతా2లో...

## ఇక భూతల పోరు?

దళాలను మోహరిస్తున్న అమెరికా


చర్చలంటూనే ఇదేం పని ? : నిలదీసిన టెహ్రాన్

ఇరాన్ దాడిలో కీలక నిఘా విమానాన్ని కోల్పోయిన అగ్రరాజ్యం




**వాషింగ్టన్,మార్చి 29:**ఇరాన్‌పై భీకర భూతల దాడులకు అమెరికా రం గం సిద్ధం చేసుకొంటోంది. ఇందులో భాగంగా ఆదివారం అమెరికాకు చెందిన అత్యంత శక్తివంతమైన యుద్ధనౌక యుఎస్ఎస్ ట్రిపోలీ పశ్చిమాసియాకు చేరింది. అయితే ఇది ఏ ప్రాంతంలో ఉందనేది వెల్లడికాలేదు. ఈ యుద్ధ నౌకలో 2,500 మంది వరకూ మెరైన్ సైనికులు ఉన్నారు. ఇ ప్పటికే ఇక్కడున్న సైన్యంతో కలిపితే ఇప్పుడు ఇక్కడ అమెరికా నావికాదళం బలం 3,500కు చేరుకుంది. ఇక్కడికి అమెరికా మెరైన్స్ చేరుకున్న విషయాన్ని యుఎస్ సెంట్రల్ కమాండ్ ఎక్స్ సోషల్ మీడియా ద్వారా ప్ర కటించింది. ఇక్కడికి చేరిన ట్రిపోలీ అధునాతన ఉభయచర దాడుల సామర్థ్య

మిగతా2లో...




## పుష్కరాల నిర్వహణకు టెక్నికల్ ఇంజనీర్ల కమిటీ

అనువైన ప్రదేశాలను గుర్తించాలి : పుష్కర ఘాట్లు అభివృద్ధి ప్రణాళికలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

**హైదరాబాద్, మార్చి 29:** గోదావరి పుష్కరాల నిర్వహణకు అనువైన ప్రదేశాలను గుర్తించేందుకు టెక్నికల్ ఇంజనీర్ల కమిటీని నియమించాలని అధికారులను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆదివారం ముఖ్యమంత్రి.. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరివాహక ప్రధాన ఆలయాలు , పుష్కర ఘాట్ల అభివృద్ధి ప్రణాళికలపై సమీక్షించారు. 2027 జూన్‌లో గోదావరి పుష్కరాల నాటికి పూర్తి చేయాల్సిన పనులపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా అధికారులు పుష్కరాల నేపథ్యంలో చేపట్టాల్సిన పనులకు సంబంధించి

మిగతా2లో...

# భవిష్యత్ టిడిపిదే...

- కార్యకర్తలకు న్యాయబద్ధ సంపాదన
- ప్రతి ఎన్నికల్లోనూ మనమే గెలవాలి
- పార్టీ ఆవిర్భావ సభలో అధినేత చంద్రబాబు నాయుడు





**అమరావతి, మార్చి 29:** గతం, వర్తమానం, భవిష్యత్ టిడిపిదే అని ఆ పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పార్టీ పుట్టుక నుంచి నేటి వరకు సిద్ధాంతాలు, విజయాలు, ప్రయాణం, అన్నీ సంచలనమే అని చెప్పారు. టిడిపి 44వ ఆవిర్భావ సభ ఆ పార్టీ కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌లో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా కార్యాలయం ముందు ఉన్న పార్టీ జెండాను సిఎం ఎగురవేశారు. అనంతరం అక్కడ జరిగిన సభలో ఆయన మాట్లాడారు. విజయాలతో పాటు సంక్షోభాలు, సవాళ్లను కూడా టిడిపి చూసిం దన్నారు. ఎంతోమంది కార్యకర్తలు త్యాగాలు చేశారని, ప్రాణాలు పోగొట్టుకున్నారని వివరించారు. గత ప్రభుత్వ విధ్వంసంపై లోకేష్ చేసిన యువగళం పాదయాత్రను అడ్డుకుంటే కార్యకర్తల అండతో అడుగు ముందుకేశాడని చెప్పారు. 2019-24 మధ్య కాలంలో తనను కూడా జైల్లో పెట్టారని మిగతా2లో...

## ఏపీలో పలువురు ఐఏఎస్ అధికారుల బదిలీ




2లో

## మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయాలి...

- గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ నిరసన




**హైదరాబాద్,మార్చి 29:** తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై వచ్చిన అవినీతి, అక్రమ మైనింగ్ ఆరోపణల నేపథ్యంలో, ఆయనను వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివారం నాడు అసెంబ్లీ సమీపంలోని గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన చేపట్టారు. అనంతరం ఈ అంశాన్ని శాసనసభలో కూడా ప్రస్తావించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, శాసనసభ ఉప నాయకుడు హరీశ్ రావు ఇతర ఎమ్మెల్యేలతో కలిసి ఈ నిరసనలో పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి కుటుంబానికి చెందిన మిగతా2లో...

# ఏ తల్లిదండ్రులు అనాథలుగా మిగిలిపోకూడదు

- పోషణ, పర్యవేక్షణ బిల్లు వారికి రక్షణ కవచం : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిన శాసనసభ



**హైదరాబాద్, మార్చి 29:** రాష్ట్రంలో ఏ తల్లిదండ్రులు అనాథలుగా మిగిలి పోకూడదని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. "తెలంగాణ ఉద్యోగుల తల్లిదండ్రుల పోషణ, జవాబుదారి తనం, పర్యవేక్షణ బిల్లు-2026" కు రాష్ట్ర శాసనసభ ఆదివారం ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ పిల్లల కోసం తల్లిదండ్రులు తమ శక్తినంతా ధారపోస్తారనీ, పిల్లలు మాత్రం రెక్కలొచ్చాక తల్లిదండ్రుల్ని పట్టించుకోవడం లేదని అన్నారు. జీవితపు చరమాంకంలో వృద్ధ తల్లిదండ్రులకు రక్షణ కవచంగా నిలవాలనే ఈ చట్టం తీసుకొచ్చినట్టు పేర్కొన్నారు. "మనిషులు బంధాలు... అనుబంధాలను మర్చిపోయి చివరికి పేగు బంధాలను కూడా విస్మరించారు. భౌతిక సుఖాలు, ఆర్థిక ప్రయోజనాలు, సంపద కోసం పాకులాటల్లో మునిగిపోయారు. సమాజం తలదించుకునేలా కొందరు పిల్లలు వ్యవహరిస్తున్నారు. ఆత్మీయతకు సంబంధించిన అంశంపై చట్టం తీసుకురావడం బాధాకరం.తల్లిదండ్రుల యోగక్షేమాలు చూడని వ్యక్తిని సొసైటీ మిగతా2లో...



## సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమా...?

**హైదరాబాద్, మార్చి 29:** మాజీ మంత్రి హరీష్ రావు రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. నా బావమరిది, నా తమ్ముడిపై రేవంత్ ఆరోపణలు చేశారు. మీ తమ్ముడు చేసిన అవినీతి, నీ బావమరిది అమృత్ టెండర్లు, సింగరేణిలో అవినీతిపై కమిటీ వేసేందుకు నీవు సిద్ధమైతే, నేను సిద్ధమే అని హరీష్ రావు స్పష్టం చేశారు.హౌస్ కమిటీ వద్దు, సీబీసీఐడీ వద్దు, సిట్టింగ్ జడ్జితో విచారణకు రావడానికి దమ్ముందా అని ప్రశ్నించారు. మంత్రి పొంగులేటి అంశం నుంచి డైవర్షన్ కోసం మా మీద బురద జల్లుతున్నారు. మిగతా2లో...

## యుద్ధం సవాళ్ల వేళ ... తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు : ప్రధాని మోడి



**న్యూఢిల్లీ, మార్చి 29:** పశ్చిమాసియాలో గత నెల రోజులుగా కొనసాగుతోన్న యుద్ధం ... ప్రపంచవ్యాప్తంగా అనేక సవాళ్లను సృష్టించిందని ప్రధాని నరేంద్ర మోడి అన్నారు. 132వ 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాజకీయ ప్రయోజనాల కోసం కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని కోరారు. మోడి మాట్లాడుతూ ... ఈ మార్చి నెలలో ప్రపంచవ్యాప్తంగా ఎన్నో కీలక ఘటనలు జరిగాయని అన్నారు. గతంలో కోవిడ్ కారణంగా ప్రపంచమంతా అనేక సమస్యలు ఎదుర్కొందని, దాని నుంచి బయటపడిన తర్వాత.. మిగతా2లో...

## పలు పద్దులకు అసెంబ్లీ ఆమోదం




**హైదరాబాద్, మార్చి 29:** పలు పద్దులకు రాష్ట్ర అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఆదివారం శాసనసభలో విద్య, వైద్యం, రోడ్లు, భవనాలు, కార్మిక, ఉపాధి, అటవీ, పర్యావరణం, నీటిపారుదల, పౌరసరఫరాలశాఖల పద్దులపై శాసనసభ చర్చించింది. పద్దులపై జరిగిన చర్చకు విద్య, వైద్యానికి సంబంధించి వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రోడ్లు, భవనాలశాఖకు సంబంధించి శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కార్మికశాఖ మంత్రి వివేక్, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ సమాధానమిచ్చారు. అనంతరం స్పీకర్ సభను సోమవారం ఉదయం మిగతా2లో...

# భవిష్యత్ టిడిపిదే...

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించారు. ఇన్నేళ్ల ప్రస్థానం, నేటి ఈ అధికారం అంతా కార్యకర్తల త్యాగాలు, కష్టం వల్లే వచ్చిందని చెప్పారు. ఇందిరా గాంధీ ప్రభుత్వం ఒత్తిడితో రాష్ట్రంలోని ఎన్‌టిఆర్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేస్తే ప్రజలే రోడ్డెక్కి ఉద్యమించారని, ఇదొక రికార్డు అని తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమానికి నాంది పలికింది టిడిపి ప్రభుత్వాలే అని వెల్లడించారు. మహిళలకు నాడు స్థానిక ఎన్నికల్లో కల్పించిన రిజర్వేషన్ దశాబ్దాల తర్వాత 33 శాతం రిజర్వేషన్‌కు అడుగులు పడడానికి కారణమయ్యిందని చెప్పారు. ఈసారి 50 శాతం సీట్లు పెరుగుతున్నాయని, 33 శాతం మహిళలకు రిజర్వేషన్లు అమలు కాబోతున్నాయని చెప్పారు. పార్టీ కోసం పనిచేసే వాళ్లకే పదవులు ఇస్తామని, పార్టీ బలోపేతానికి కృషి చేసిన వాళ్లకు ప్రజాప్రతినిధులుగా అవకాశం ఇస్తామని పునరుద్ఘాటించారు. కార్యకర్తల వల్లే ఇక్కడ ఉన్నామని విషయాన్ని ఎమ్మెల్యేలు, మంత్రులు బాగా అర్థం చేసుకోవాలని తెలిపారు. కార్యకర్తలను పట్టించుకోని వాళ్లు, ఇబ్బంది పెట్టే నాయకులు తమకు అవసరం లేదన్నారు. కష్టపడే కార్యకర్తలు, నేతలను గుర్తించే బాధ్యత లోకేష్‌దే అని తెలిపారు. ప్రజలతో మమేకం కావాలని, సమస్యలు పరిష్కరించాలని చెప్పారు. కార్యకర్తలకు ఆర్థిక సాధికారత కల్పిస్తామని, న్యాయబద్ధమైన సంపాదన వచ్చేలా సహకరిస్తామన్నారు. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామన్నారు. సామాజిక పెన్షన్లు, తల్లికి వందనం, స్త్రీ శక్తి, మత్స్యకారుల సేవలో, అన్నదాత సుఖీభవ, డిఎస్‌సి భర్తీ వంటి వాటిని అమలు చేశామన్నారు. ఈ ఏడాది కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదని, భవిష్యత్‌లోనూ పెంచబోమన్నారు. అమరావతిలో మొదటి ప్రారంభించిన పనులు 2028 ఆగస్టుకు పూర్తిచేసి ప్రధాన మంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తామన్నారు. ఫ్యూచర్ సిటీగా అమరావతిని నిర్మిస్తున్నామని, ఇక మూడు ముక్కలాట లేదన్నారు. ఒకే రాష్ట్రం ఒకే రాజధాని, అదే అమరావతి అని వివరించారు. భవిష్యత్‌లో పోలవరాన్ని కూడా పూర్తిచేస్తామన్నారు. టిడిపి అభివృద్ధి రాజకీయాలు చేస్తోందని, వైసిపి చేసే తప్పుడు ప్రచారాలను పార్టీ తిప్పికొట్టాలని చెప్పారు. నిత్యం ప్రజల్లో ఉండాలని, చేస్తున్న మంచిని ప్రతి ఒక్కరికీ వివరించాలని తెలిపారు. వచ్చే అన్ని ఎన్నికల్లోనూ ఎన్‌డిఎ గెలవాలని చెప్పారు. అన్ని పదవుల్లోనూ జనాభా దామాషా పద్ధతిన అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చంద్రబాబుతో అండమాన్ నికోబార్ టిడిపి అధ్యక్షులు మాణిక్య యాదవ్, తెలంగాణ నాయకుడు నర్సింహులు మాట్లాడారు. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సారి వేదికపై యువ నేతలకు పెద్దపీట వేశారు. వేదికపై కార్యకర్తలను, సభికుల్లో సీనియర్ నేతలను కూర్చొబెట్టారు. అనంతరం ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో 60 నియోజకవర్గాలకు చెందిన సీనియర్ కార్యకర్తలతో కలిసి చంద్రబాబు, లోకేష్ భోజనం చేశారు.

# పుష్కరాల నిర్వహణకు టెక్నికల్ ఇంజనీర్ల కమిటీ

(మొదటి పేజీ తరువాయి)

రూపొందించిన ప్రణాళికలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం సీఎం అధికారులకు పలు సూచనలు చేశారు. కమిటీ క్షేత్ర స్థాయిలో పర్యటించి 15 లేదా 20 రోజుల్లోగా నివేదికను అధికారుల కమిటీకి అందజేయాలన్నారు. ఇంజనీర్ల కమిటీ నివేదికను అధికారుల కమిటీ పరిశీలించి, పూర్తి అంచనాలతో నివేదికను క్యాబినెట్ సబ్ కమిటీకి పంపాలని తెలిపారు. క్యాబినెట్ సబ్ కమిటీ ఆమోదం తరువాత ప్రణాళికలకు సంబంధించిన నివేదికపై క్యాబినెట్ తుది నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. శాశ్వత, తాత్కాలిక పనులను ప్రాధాన్యతల వారీగా పూర్తి చేసేలా ప్రణాళికలు ఉండాలని నిర్దేశించారు. వివిధ విభాగాల మధ్య సమన్వయ లోపం తలెత్తకుండా ప్రజా భవన్‌లో ప్రత్యేకంగా వార్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. పుష్కరాల ఏర్పాట్లలో భాగంగా ప్రధాన దేవాలయాలు, పర్యాటక ప్రదేశాల్లో ఘాట్ల విస్తరణ చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్లు, వివిధ ప్రాంతాల మధ్య కనెక్టివిటీ విషయంలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానం అభివృద్ధి, ఆలయ విస్తరణకు సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. మాస్టర్ ప్లాన్‌పై వారికి సీఎం పలు సూచనలు చేశారు.

# ఏ తల్లిదండ్రులు అనాధలుగా మిగిలిపోకూడదు

(మొదటి పేజీ తరువాయి)

బహిష్కరించాలి. కన్నవారిని చూసుకోలేనివాడు సమాజంలో బతకడానికి వీల్లేదు. తల్లిదండ్రుల పట్ల భక్తి లేని వారికి భయం కలిగించేందుకే ఈ చట్టాన్ని ఎంతో బాధ్యతతో, భావోద్వేగంతో ఆలోచన చేసి తీసుకువస్తున్నాం" అని సీఎం అన్నారు. చూపు లేని తల్లి దండ్రుల చివరి కోరిక అయిన పుణ్యక్షేత్ర దర్శనానికి కావిడిలో కూర్చోబెట్టుకుని తన భుజాలపై తీసుకెళ్లిన శ్రవణ కుమారుడు నేటి సమాజానికి ఆదర్శమన్నారు. రేమండ్స్ కంపెనీ చైర్మెన్, పద్మభూషణ్ అవార్డు గ్రహీత విజయ్ పథ్ సింఘానియా తాను సంపాదించిన రూ.1,000 కోట్ల ఆస్తిని కొడుకుకు ధారపోసి, అతను చేసిన ద్రోహంతో అనామికుడిగా తనువు చాలించారని ఆవేదన వ్యక్తం చేశారు. "పిల్లలకు సర్వస్వం ఇచ్చి తప్పు చేశాను. నేను చేసిన తప్పు ఏ తల్లిదండ్రులు చేయకూడదని ఆయన తన ఆత్మకథ "ఇన్ కంప్లీట్ లైఫ్"లో చేసిన వ్యాఖ్యలు బాధాకరమన్నారు. శ్రవణ కుమారుడి గాథ అజరామరమైతే... వేల కోట్లు సంపాదించినా కన్న వారి ఆదరణలేక అనామకుడిగా కన్నుమూసిన విజయ్ పథ్ సింఘానియా ఉదంతం ఆధునిక సమాజపు చీకటి కోణాన్ని ఆవిష్కరించింది" అని సీఎం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకే కాదు.. ప్రజా ప్రతినిధులను కూడా ఈ చట్టం పరిధిలోకి తెచ్చామని పేర్కొన్నారు. కొడుకులతో పాటు ఉద్యోగం చేసే కూతుళ్లకు కూడా ఈ చట్టం వర్తిసుందన్నారు. కుటుంబం అంటే కొడుకైనా, కూతురైనా ఇద్దరూ సమానమేనన్నారు. ఆడబిడ్డలకు తల్లిదండ్రులపై ప్రేమ ఉన్నా... మెట్టినింటి బాధ్యతలతో ఏమీ చేయలేకపోతున్నారనే దృష్టితోనే చట్టాన్ని రూపొందించామని వివరించారు. ఈ చట్టంతో వృద్ధ తల్లిదండ్రులకు న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగించేందుకు బలమైన ప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు. చట్టం తమ ఇంటి మెట్టెక్కకుండానే కన్న వారిని పిల్లలు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. వృద్ధుల పోషణ, పర్యవేక్షణ బిల్లు సామాజిక పరివర్తన క్రమంలో మైలురాయని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ అన్నారు. ఈ బిల్లును సభ్యులందరూ ఎకగ్రీవంగా ఆమోదించాలని కోరారు. అనంతరం బిల్లుకు బీజేపీ, ఎంఐఎం, సీపీఐ సభ్యులు మద్దతు తెలపడంతో సభ ఏక గ్రీవంగా ఆమోదించింది.

**పరిహారం పెంచడం సాధ్యం కాదు**

వృద్ధుల పోషణ, పర్యవేక్షణ బిల్లుపై చర్చ సందర్భంగా సభ్యులు కూనంనేని సాంబశివరావు, పాయల్ శంకర్, జాఫర్ హుస్సేన్, ఆదినారాయణ చేసిన సవరణలు, ప్రతిపాదనలపై ఈ సందర్భంగా సీఎం వివరణ ఇచ్చారు. వద్ధుల కోసం కేంద్రం 2007లో ఒక చట్టం తెచ్చిందనీ, ఆ చట్టం ప్రకారం తల్లిదండ్రులకు రూ.10 వేలకు మించి ఇచ్చే అవకాశం లేదన్నారు. కేంద్రం చేసిన చట్టానికి భిన్నంగా వ్యవహరిస్తే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెచ్చిన ఈ కొత్త చట్టం ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుందని వ్యాఖ్యానించారు. అయితే మన అభిప్రాయాలను, ఆలోచనలను సభ ద్వారా కేంద్రానికి విన్నవిద్దామని సీఎం పేర్కొన్నారు.

# పలు పద్దులకు అసెంబ్లీ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

10 గంటలకు వాయిదా వేశారు. అంతకు ముందు జరిగిన చర్చలో ఎంఐఎం శాసనసభ్యులు మహ్మద్ పాషాఖాద్రి, కాంగ్రెస్ ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి, బీజేపీ సభ్యులు కాటెపల్లి వెంకట రమణారెడ్డి, కాంగ్రెస్ సభ్యురాలు డాక్టర్ రాగమయి, కాంగ్రెస్ సభ్యులు బి.మనోహర్ రెడ్డి, బీజేపీ సభ్యులు మహేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ సభ్యులు ఆది శ్రీనివాస్, సీపీఐ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు. కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ మంత్రులు మంజూరు నిస్తున్నా క్షేత్రస్థాయిలో పనులు జరగడం లేదని విమర్శి ంచారు. మంత్రుల మధ్య సమన్వయం అవసరమని సూచించారు. విద్యకు బడ్జెట్ పెంచాలని కోరారు. యూనివర్సిటీల్లో ఖాళీలను భర్తీ చేయకుండా ఉన్నత విద్య బలోపేతం కాదని తెలిపారు. రోడ్డెక్కుతున్న కేజీబీవీ, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డీఈవోలుగా ఇతర శాఖల వారిని నియమించొద్దని సూచించారు. అసంఘటితరంగ కార్మికుల కోసం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఏజెన్సీల దోపిడీ నుంచి కాపాడాలన్నారు. సింగరేణిలో కనీస వేతనాల సమస్యను పరిష్కరించాలనీ, ఆర్టీసీలో యూనియన్లను పెట్టుకునేందుకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంత్రి వివేక్ సమాధానమిస్తూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్లపై రాష్ట్ర ప్రభుత్వం చర్చిస్తుంది. ఆ తర్వాత నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్ ఏర్పాటు సూచన బాగుందనీ, అసంఘటితరంగ కార్మికులకు లబ్ది జరిగేలా ఆలోచిస్తామని మాటిచ్చారు. గిగ్ వర్కర్ల సంక్షేమానికి సంబంధించిన బిల్లును శాసనసభలో సోమవారం ప్రవేశపెట్టనున్నట్టు వెల్లడించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గోదావరి, కృష్ణా నదుల్లో తెలంగాణ వాటాను కాపాడుకుంటూ పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని తెలిపారు. మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ ప్రభుత్వ విద్య, ప్రభుత్వ వైద్యాన్ని బలోపేతం చేసేందుకు తీసుకున్న, తీసుకుంటున్న చర్యలను వివరించారు. వైద్యారోగ్యశాఖలో సిబ్బంది కొరత లేకుండా నియామకాలు చేపడుతున్నట్టు తెలిపారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ గత 10 ఏండ్లలో నిర్లక్ష్యం చేసిన అటవీ, దేవాదాయశాఖలను గాడిలో పెడుతున్నామని చెప్పారు.

# కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడికి అరుదైన గుర్తింపు

**న్యూఢిల్లీ,మార్చి 29:**కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు మరో అరుదైన ఘనత సాధించారు. దేశంలో పవర్‌ఫుల్ ఇండియన్స్ (శక్తిమంతమైన భారతీయులు) జాబితాలో ఆయన చోటు సంపాదించారు. ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ప్రకటించిన వంద మంది శక్తివంతమైన భారతీయుల జాబితాలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు 90వ స్థానాన్ని పొందారు. మోదీ ప్రస్తుత కేబినెట్‌లో అత్యంత పిన్న వయస్కుడు అయిన కేంద్ర మంత్రిగా రామ్మోహన్ నాయుడు గుర్తింపు పొందారు. గతేడాది 2025 అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా (AI 171) విమాన ప్రమాదం.. అలాగే ఇండిగో విమానయాన సంక్షోభాలను పౌర విమానయాన శాఖ మంత్రిగా ఆయన సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. అదే విధంగా దేశీయ ఏరోస్పేస్ తయారీ రంగాన్ని ప్రోత్సహించడమే కాకుండా, విమాన ప్రయాణాన్ని సామాన్యులకు అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా ఆయన కృషి చేస్తున్నారు. లోక్‌సభ సభ్యుడిగానే కాకుండా కేంద్ర మంత్రిగా పార్లమెంటులో బలమైన ప్రాంతీయ గళాన్ని ఆయన తనదైన శైలిలో వినిపిస్తున్నారు. అలాగే పలు సామాజిక అంశాలపై నిరంతరంగా ఆయన పోరాటం చేస్తున్నారు. రాజకీయాల్లోకి రాక ముందు రామ్మోహన్ నాయుడు మంచి ఫొటోగ్రాఫర్ కూడా. నరేంద్ర మోదీ క్యాబినెట్‌లో 38 ఏళ్ల అత్యంత పిన్న వయస్కుడైన కేంద్ర మంత్రుల్లో ఒకరిగా రామ్మోహన్ నాయుడు గుర్తింపు పొందారు.



# గుజరాత్‌లో దళితులపై కక్ష: రాహుల్ గాంధీ

(మొదటి పేజీ తరువాయి)

గుజరాత్‌కు చెందిన దళితులు, ఆదివాసీలతో తాను ఇటీవల మాట్లాడినప్పుడు, వారి సాధకబాధకాలు తెలిసివచ్చాయని ఆయన సోషల్ మీడియా ద్వారా స్పందించారు. వారి సాధకబాధకాలను తెలియచేయాల్సిన కనీస బాధ్యత తనపై ఉందని పేర్కొన్నారు. 2016 ఉన్నా దారుణ ఉదంతం బాధితుల పట్ల తాము పూర్తిగా సంఘీభావం వ్యక్తం చేస్తున్నామని, వారికి పూర్తి స్థాయి న్యాయం జరిగే వరకూ ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. తనను కలిసిన బాధితులలో ఉన్న దళితులు కూడా ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. గుజరాత్ దళితులతో తాను మాట్లాడినప్పుడు వారి కష్టాలు నష్టాల గురించి ఎంతో అవగావహన కల్గింది. ఆందోళన కల్గించాయని రాహుల్ తెలిపారు. వారికి న్యాయం కోసం మరింతగా స్పందించాల్సిన అవసరం ఉందనే అంశాన్ని గుర్తించానని పేర్కొన్నారు.

# ఇక భూతల పోరు?

(మొదటి పేజీ తరువాయి)

యుద్ధనౌకగా పేరొందింది. అంతకు ముందు చైనాకు సవాలు విసురుతూ కొంతకాలం జపాన్ తీరంలో మొహరించుకుని ఉంది. అతి కొద్దిరోజుల్లోనే పశ్చిమాసియాకు అత్యంత సుశిక్షితులైన పదివేల మంది వివిధ స్థాయిల సైనికులను పంపిస్తుందని ట్రంప్ ఇటీవల తెలిపారు. చర్చల్లో పురోగతి ఉందని చెపుతూనే ఇరాన్‌పై ఇకపై దాడి తీవ్రస్థాయిలో ఉంటుందని హెచ్చరిస్తూ వస్తున్నారు. గత 20 సంవత్సరాలలో ఎప్పుడూ లేని విధంగా అమెరికా సేనలు ఇప్పుడు అత్యధిక సంఖ్యలో పశ్చిమాసియాకు చేరాయి. ఇంతవరకూ వైమానిక,క్షిపణుల దాడులలో ఇరాన్ సైన్యం ఎప్పటికప్పుడు శక్తివంతంగా ఉండటం, మరో వైపు అమెరికా సైనిక స్థావరాల ఉన్నాయనే కారణంతో అత్యంత కీలకమైన గల్ఫ్ దేశాలను దెబ్బతీస్తూ ఉండటంతో వెంటనే తీవ్ర కార్యాచరణలో భాగంగా ట్రంప్ ఆదేశాలతోనే భూతలపోరుకు అమెరికా సేనలు సిద్ధం అయినట్లు వెల్లడైంది. ఈ క్రమంలో ఇప్పుడున్న బలగాలతోనే ఇరాన్ లోని అత్యంత కీలకమైన వ్యూహాత్మక ప్రాంతాల్లోకి ఇరాన్ సైనికులు చేరుకుని దాడులకు ,స్వాధీనప్రక్రియకు దిగుతారని వెల్లడైంది. అయితే తక్షణ రీతిలో భూతల దాడులకు అమెరికా దిగుతుందా? లేక మరింత అదును కోసం వేచి చూస్తుందా? అనే విషయంపై స్పష్టత రాలేదు. అమెరికా సేనలొస్తే తగులబెట్టేస్తాం శవపేటికలే భూతల దాడుల హెచ్చరికలపై ఇరాన్ స్పీకర్ స్పందన అమెరికా భూతల దాడులకు సిద్ధం అవుతుందనే వార్తలపై ఇరాన్ స్పీకర్ మెహమ్మద్ బఘెర్ ఖాలిబాఫ్ తీవ్రంగా స్పందించారు. అమెరిక సేనలు ఇరాన్ నేలపైకి వచ్చే ఘడియల కోసం చూస్తున్నాం. వారు చేరుకోగానే మా మంటల్లో వారు మాడిపోవల్సిందే. వారినే కాకుండా వారి ప్రాంతీయ స్థాయి వాటాదార్లను కూడా తగు విధంగా శిక్షిస్తామని ఆయన ఘాటైన పదజాలంతో మండిపడ్డారు. అమెరికాకు ధైర్యముంటే ఇరాన్‌పై పదాతిదళ దాడులకు దిగమనండి చూద్దాం అని సవాలు విసిరారు. వారు ఇక్కడికి వస్తే తమ ప్రతీకారం ఎంతతీవ్రంగా ఉంటుందనేది వారికే కాకుండా వారి మిత్ర దేశాల వారికి కూడా తెలిసివస్తుందన్నారు. ఇక అమెరికా నుంచి వెలువడుతున్న చర్చల ప్రతిపాదన గురించి మాట్లాడుతూ వారి షరతులకు తలొగ్గేది లేదన్నారు. అమెరికా నుంచి 15 అంశాల ఫార్ములా అందింది.

# భారత్‌కు మరో రెండు ఎల్‌పీజీ నౌకలు!

(మొదటి పేజీ తరువాయి)

ఈ నౌకలకు భారత నౌకాదళ యుద్ధనౌకలు భద్రత కల్పిస్తున్నాయి. దేశంలో ఇంధన అవసరాలను సమృద్ధిగా తీర్చేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే మూడు ఎల్పీజీ నౌకలు భారత్‌కు చేరుకోగా, త్వరలో మరికొన్ని నౌకలు కూడా రానున్నాయని అధికారులు తెలిపారు. ఈ చర్యలతో దేశంలో ఇంధన సరఫరా అంతరాయం లేకుండా కొనసాగుతుందని భావిస్తున్నారు.

# మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయాలి...

(మొదటి పేజీ తరువాయి)

రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ అక్రమాలకు పాల్పడిందని ఆరోపిస్తూ, దీనిపై సభా సంఘం లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇదే విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు లేఖ రాశారు. కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వ ఆధారాలతోనే హరీశ్ రావు ఈ కుంభకోణాన్ని బయటపెట్టారని అన్నారు. ఇతర కంపెనీలపై కఠిన చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం, మంత్రి కుటుంబ సంస్థపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ కంపెనీతో మంత్రి భార్య, కుమారుడు, సోదరుడికి ప్రత్యక్ష సంబంధాలున్నాయని, 2020-22 మధ్య పొంగులేటి ఛైర్మన్‌గా ఉన్నారని కేటీఆర్ గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మంత్రి పొంగులేటిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఈ వ్యవహారంలో సీఎంకు కూడా ప్రమేయం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సభా సంఘాన్ని ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో గవర్నర్‌కు ఫిర్యాదు చేసి, ఈ అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళతామని హెచ్చరించారు.

# ఏపీలో పలువురు ఐఏఎస్ అధికారుల బదిలీ

**అమరావతి : మార్చి 29:**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పలువురు ఐఏఎస్ అధికారులను , బదిలీ చేసింది. ఏపీఈడీబీ సీఈవోగా సగిలి షణ్మోహన్‌ను నియమించింది. ఏపీఐఐసీ ఎండీగా ఎఎస్ దినేష్‌కుమార్ , గుంటూరు జిల్లా కలెక్టర్‌గా సాయికాంత్ వర్మను ,విశాఖ జిల్లా కలెక్టర్‌గా అభిషిక్త్ కిషోర్‌ను నియమించింది. కాకినాడ జిల్లా కలెక్టర్‌గా ఎంఎన్ హరేందిర ప్రసాద్, అల్లూరి జిల్లా కలెక్టర్‌గా టి.నిశాంతిని, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌గా తమీమ్ అన్సారియాను కూటమి ప్రభుత్వం నియమించింది .

# సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమా...?

(మొదటి పేజీ తరువాయి)

మీరు ఎటువంటి తప్పు చేయకుంటే, విచారణకు రావాలని సవాల్ విసిరారు. మీ నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయల టెండర్లు పొంగులేటికే ఇచ్చావు. అలాగే, నీ కలల ప్రాజెక్ట్ మూసీ పునరుద్ధరణ మంత్రి పొంగులేటికి ఇచ్చారు. అందుకే పొంగులేటిని కాపాడేందుకు ప్రయత్నాలు చేస్తున్నావని విమర్శించారు. 20 స్కామ్‌లపై విచారణకు మేము లేఖ రాశాం. సీఎం రేవంత్‌కు దమ్ముంటే వాటిపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

# యుద్ధం సవాళ్ల వేళ ... తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు : ప్రధాని మోడి

(మొదటి పేజీ తరువాయి)

దేశాల మధ్య కొనసాగుతోన్న యుద్ధాలు పరిస్థితులను మార్చేశాయని తెలిపారు. ప్రస్తుతం అమెరికా- ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య కొనసాగుతోన్న యుద్ధం గురించి మాట్లాడారు. గల్ఫ్ దేశాల్లో ఉంటున్న ప్రవాస భారతీయులకు సాయం అందిస్తున్న ఆయా ప్రభుత్వాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇంధన సరఫరాకు కీలకమైన ప్రాంతాల్లో ఉద్రిక్తతలు కొనసాగుతుండటంతో ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ సంక్షోభం తలెత్తిందని వివరించారు. ఈ క్లిష్ట సమయంలో ప్రజలందరూ ఐక్యతతో ఉండాలని మోడి పిలుపునిచ్చారు. తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దని కోరారు. సంక్షోభాన్ని రాజకీయం చేస్తున్నవారిని మోడి హెచ్చరించారు. తప్పుడు ప్రచారాలు చేయడం మానుకోవాలని.. ఇది 140 కోట్ల మంది ప్రజల ప్రయోజనాలకు సంబంధించిన విషయమని అన్నారు. ఇక్కడ స్వార్థపూరిత రాజకీయాలకు తావు లేదని చెప్పారు. తప్పుడు ప్రచారాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వం చేసే ప్రకటనలను మాత్రమే విశ్వసించాలని ప్రధాని మోడి విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




చౌటుప్పల్, మార్చి 29,(వార్త పత్రిక) :తెలుగుదేశం పార్టీ 44వ సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చౌటుప్పల మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయ ఆవరణలో పార్టీ పతాకావిష్కరణ జరిపి వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళులు అర్పించనైనది అనంతరం టిడిపి 44వ సంవత్సరం సందర్భంగా కేకును కట్ చేసి అనంతరము మునుగోడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ కోఆర్డినేటర్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ 1983 మార్చి 29 తారీకున అన్న నందమూరి తారక రామారావు చేతుల మీదుగా పార్టీని స్థాపించినారు 9 నెలలోనే పార్టీని విజయ దంకా మోగించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ప్రపంచ రికార్డు సాధించిన మన నందమూరి తారక రామారావు టిడిపి ప్రభుత్వం ద్వారా బడుగు బలహీన వర్గాలకు మహిళలకు రాజకీయ ప్రవేశం చేసినటువంటి తెలుగుదేశం పార్టీ ఒక ప్రాంతీయ పార్టీ అయినా తెలుగుదేశం పార్టీ జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చిన ఎన్టీఆర్ చంద్రబాబు నాయుడులకు దక్కింది ఇప్పుడు కేంద్ర ప్రభుత్వంలో టిడిపి పార్టీ ప్రథమ భూమిక పోషిస్తుంది అని మీ అందరి కూడా తెలుసు తెలుగుదేశం పార్టీ నీతికి నిజాయితీకి మారుపేరు ఎంతోమంది మామూలు వ్యక్తులను జాతీయస్థాయి రాష్ట్రస్థాయి పదవులలో కూర్చున్న పెట్టినటువంటి పార్టీ కావున తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాలకు ఎస్టీ ఎస్సీ మైనార్టీ వర్గాలకు ప్రాధాన్యత ఇస్తున్నటువంటిది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్, మారగోని అశోక్ గౌడ్, చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్,మండల ప్రచార కార్యదర్శి పాశం రఘుపతి, టిఎన్టిసి అధ్యక్షులు బొంగు బాదుషా,మున్సిపల్ ఉపాధ్యక్షులు తలుపునూరి శీను గౌడ్,గోష్క పాండు, చెరుకు అశోక్ గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల శంకరయ్య,సింగిరెడ్డి సురేందర్ రెడ్డి,నూనె వెంకటేశం,కందగట్ల హరికృష్ణ, సంజీవ,సీ తయ్య, సిగుళ్ల ఐలయ్య,గుర్రం యాదగిరి, నరసింహ,అంతటి కిష్టయ్య, బుడుగు రామరాజు తదితరులు పాల్గొన్నారు

# వడ్డెర యువకుడిపై దాడి సహించేది లేదు

- బీర్ బాటిల్‌తో తలపై కొట్టి రక్తపాతం సృష్టించిన దుండగులు
- నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి



వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, మార్చి 29: వడ్డర్లపై ఇటీవలలో జరుగుతున్న దాడులు అసహనానికి గురిచేస్తున్నాయని అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, మెడిటేషన్ మాస్టర్ కుంచపు రమ పేర్కొన్నారు.
బాచుపల్లి ప్రాంతంలో వడ్డెర సమాజానికి చెందిన యువకుడు పీట్ల అరుణ్‌పై జరిగిన దారుణ దాడి స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. శనివారం రాత్రి సుమారు 10:30 గంటల సమయంలో ఓ వైన్ షాపు సమీపంలో దుండగులు బీర్ బాటిల్‌తో అరుణ్ తలపై దాడి చేసి రక్తపాతం సృష్టించారు. ఈ దాడిలో జగదీశ్వర్ గౌడ్, తిలక్ నాయక్, ప్రసాద్, మజీత్ అనే వ్యక్తులు కలిసి ఈ దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఒక్కసారిగా దాడి జరగడంతో అరుణ్ తీవ్రంగా గాయపడి భారీగా రక్తస్రావం అయ్యి అక్కడికక్కడే పడిపోయాడు. ఘటన అనంతరం నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన అరుణ్‌ను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై బాధితుడు కుటుంబ సభ్యులు అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, మెడిటేషన్ మాస్టర్ కుంచపు రమ ని కలిసి న్యాయం చేయాలని కోరారు. వెంటనే స్పందించిన ఆమె బాధితుడిని ఆదుకుని, బాచుపల్లి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి ఫిర్యాదు చేయించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా కుంచపు రామ మాట్లాడుతూ,"వడ్డెరలపై జరుగుతున్న దాడులు అసహనానికి గురిచేస్తున్నాయని, దాడి చేసిన వారిని వదిలిపెట్టేది లేదని, కఠిన చర్యలు తీసుకునేలా పోరాటం చేస్తామన్నారు. ఇకపై వడ్డెరలపై ఎవరు దాడి చేసినా ఖబర్దార్" అంటూ హెచ్చరించారు. ఇటీవలి కాలంలో వడ్డెర సమాజంపై జరుగుతున్న దాడులు పెరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తున్న సంఘ నాయకులు, ఇలాంటి ఘటనలను అరికట్టేందుకు ప్రభుత్వం, పోలీస్ శాఖ తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన ప్రాంతం సమస్యలు పరిష్కారం చేయాలి వనవాసి కళ్యాణ పరిషత్



ములుగు జిల్లా (ప్రతినిధి) వార్త పత్రిక :తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం గిరిజన ప్రాంతం లో హక్కులు చట్టాలను ఉల్లంఘన చేసి పరిపాలన చేయడం ద్వారా రాజ్యాంగ సంస్థలు ఆయన ఐటిడిఎలు నీరుగారి పోయాయి గత సార్వత్రిక ఎన్నికల్లో ఆదివాసీ హక్కులు చట్టాలను అమలు జరుగు జరుగుతవిఅని
అని ఆశించి ఆదిలాబాద్ నుండి అశ్వరావుపేట వరకు కాంగ్రెస్ పార్టీనీ ప్రజలు గెలిపించడం జరిగింది ఐటిడిఎ లలో నిధులు మళ్లింపు, సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్,29 శాఖలో రిజర్వేషన్ అమలు, జి ఓ నంబర్ 3 లాంటి చట్టాల అమలకు జవాబు దొరుకుతుంది అనుకున్నారు నూతన ప్రభుత్వంలో విద్య, వైద్య ఆర్థిక, సామాజిక అభివృద్ధి జరుగుతుంది అని ప్రజలు అనుకున్నారు కానీ గత 3 ఏళ్ల లో గిరిజన ప్రాంతాల్లో పేరుకుపోయిన సమస్యలకు పరిష్కారం చూపించడంలో గిరిజన ప్రాంతం నుండి ఎన్నుకోబడ్డ ప్రజాప్రతినిధులు ట్రైబల్ సలహా కమిటీ ఏర్పాటు చేస్తారు అని ఎదురుచూస్తున్నారు
రోజు రోజుకు గిరిజన ప్రాంతాల్లో అక్రమ వలసలు పారుతున్న, అడవులు, వనరులు అన్యాక్రాంతం అవుతూ రాజ్యాంగ స్ఫూర్తి దెబ్బతింటుంది. గిరిజన ప్రజల హక్కులను ఏ ప్రభుత్వం కూడా పెడచెవ్వున పెడుతున్నాయని ఆదివాసి ప్రజానీకం, విద్యార్థులు మేధావులు మాట్లాడుకుంటున్నారు, పోడు భూముల సమస్య పరిష్కారం దిశగా కొనసాగుటలేదు భారతదేశంలో అక్రమ వలసలు వచ్చిన రోహింగ్యాల కన్నా దీనమైన స్థితిలో ఆదివాసులు ఉన్నారు అనే వాదనను గిరిజన ప్రాంతాలలో వినిపిస్తుంది తమను ద్వితీయ శ్రేణి పౌరులుగా ప్రభుత్వాలు చూడడం వాళ్లకు ఏమాత్రం కూడా రుచించడంలేదు ఈ ప్రాంతంలో వలసలను ప్రోత్సహించడం అంటే గిరిజనుల మీద దాడిగానే చూస్తున్నారు ఇక్కడ ముఖ్యంగా వలస వాదులకు అయ్యే ఆఫీసు పనులు గిరిజనులు ఆఫీసుల చుట్టూ నెలల తరబడి తిరిగిన చుట్టూ తిరిగిన ప్రభుత్వ అధికారులు పట్టించుకునే అవకాశం లేకుండా రాజకీయ పలుకుబడితో గిరిజనులను అణిచి వేస్తున్నారు భావన ఈ ప్రాంతంలో పేరుకుపోయింది గిరిజన ప్రాంతం లోని ఉన్న ఎమ్మెల్యేలు అందరూ కూడా వలసవాదులకు తలొగ్గి వారి మాటనే శిలాశాసనంగా పాటిస్తున్నారు అనే వాదన కూడా వినిపిస్తున్నది. వీళ్ల ఈ ప్రాంతానికి. ఫిఫ్త్ షెడ్యూల్ ఏరియాలోని అడవి హక్కుల చట్టం, పిసా చట్టం, ఉద్యోగ ఉపాధికి సంబంధించిన చట్టాలన్నీ కూడా పుస్తకాలలో మరుగున పడిపోయి వాళ్లకు కోరగాని పూచిక పుల్లలా పడి ఉన్నాయి తప్ప అమలుకు నోచుకోవడం లేదని గిరిజన ప్రాంతం అంతాకోడై కూస్తుంది. ఇది గిరిజనుల కొరకు ఉన్న అతి చిన్న ప్రాంతం . ఇక్కడ వలసలు విపరీతంగా పెరిగి వారి యొక్క జీవన విధానాన్ని చిన్న భిన్నం చేస్తున్నాయి, కానీ ఐఏఎస్ అధికారులు, గవర్నర్లు, తాసిల్దారులు, అందరూ కూడా చెడు వినకు, చెడు మాట్లాడకు, చెడు చూడకు అని సామెతను ఏజెన్సీ ప్రాంతంలో పాటిస్తున్నట్టు ఉన్నారు గిరిజనులకు చెడు జరిగిన చూడడం లేదు, గిరిజనులకు చెడు జరుగుతున్నప్పుడు మాట్లాడడం లేదు, చెడు జరుగుతున్న విషయాన్ని వినడం లేదు ఇక్కడున్న యంత్రాంగం. ఈ ప్రాంతం నుండి ఎన్నికైన ప్రజాప్రతినిధులు రాజ్యాంగబద్ధంగా ప్రమాణ స్వీకారం చేసి రాజ్యాంగాన్ని ఈ ప్రాంతంలో కూల
దొస్తుంటే నోరు మెదపడం లేదు, అధికారులు తమ యొక్క అధికారాన్ని గిరిజనులకు అనుకూలంగా కాకుండా ఇతరులకు అణువుగా మార్చుకొని తమ పబ్బాని గడుపుతున్నారు తప్ప రాజ్యాంగబద్ధమైన ఆలోచనలు ఈ ప్రాంతంలో ఉన్న ఏ ఒక్క అధికారికి కూడా లేవు అని నిశ్చయంగా బల్ల గుద్ది మరీ చెబుతున్నారు ఈ ప్రాంతంలోని ఆదివాసులు ఫిఫ్త్ షెడ్యూల్ ఏరియా ఇక కనుమరుగవుడు ఎంతో దూరంలో లేదని వారు భావిస్తున్నారు. ఈ ప్రాంతంలో గిరిజనేతలకు ఇల్లు మంజూరు చేయడం, సాదా బైనామా పేరుతో తెల్ల కాగితం మీద రాసుకున్న భూమి కొనుగోలు చట్టబద్ధత వస్తే ఇప్పటికే 75% పైగా ఆదివాసుల భూములు గిరిజనేతరులు చేతిలో ఉన్నాయి. వాటి మీద హక్కు చాలా తేలికగా గిరిజనులు కోల్పోయే అవకాశం ఉంది. భూ బదలాయింపు చట్టం అమలు అవకాశాలు లేకుండా పోతుంది. తద్వారా గిరిజన ప్రాంతాన్ని ప్రభుత్వాలు, వలసలు, ఇక్కడ ఎన్నిక కాబడిన గత పాలకులు ఈ వర్తమానంలో పాలకులు, అధికారులు తల పాపం మూట కట్టుకుంటున్నారుప్రభుత్వం ఇకనైనా స్పందించాలి ఐటిడిఎ పాలక మండలి సమావేశం ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు దేశం అబివృద్ధి వైపు ప్రయాణం చేస్తుంటే గిరిజన ప్రాంతంలో అభివృద్ధి తిరోగమనలో నడుస్తుంది అని విమర్శలు వస్తున్నవి గిరిజన గుడాలలో మద్యపానం గంజాయి
రోజు రోజుకు పెరుగుతుంది ప్రతి గూడెంలో చదువుకున్న యువతకీ సరైన ఉపాధి అవకాశాలు దొరకడం లేదు షెడ్యూల్ ప్రాంత రిజర్వేషన్ అమలు కాకపోవడం ద్వారా ప్రజలు అభివృద్ధి పలాలు అందుకోలేక పోతున్నారు కాంగ్రెస్ శాసనసభ సభ్యుల ట్రైబల్ సలహా మండలి తీర్మానం షెడ్యూల్ ప్రాంత రిజర్వేషన్ అమలుపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంది
ప్రభుత్వం పాలన గడిచి 3 ఏళ్లు ఆయన అమలకు నోచుకోవడం లేదు అని గిరిజన ప్రాంత ప్రజలు ప్రజా ప్రభుత్వంపై పోరాటం కోసం సిద్ధం అంటున్నారు ప్రజా ప్రభుత్వం గిరిజన ప్రాంతం గిరిజన ప్రజల అభివృద్ధికోరకు చర్చ సమావేశం ఏర్పాటు కోసం ఏర్పాటు చేసిన ఆదివాసీ హై లెవెల్ కమిటీ మళ్లీ సమావేశ పరచి గిరిజన ప్రాంత ప్రజల సమస్యలపై ఒక నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు దేశ వ్యాప్తంగా బిర్స ముండా పేరుతో స్వయం పాలనా దినోత్సవాలు జరిపిన సమస్యలు పరిష్కారం చేసినమోడీ పారిపాలన కొరకు ఈ గిరిజన ప్రాతం ఎదురు చూస్తుందివనవాసి వనవాసి కళ్యాణ పరిషత్తు డాక్టర్ సంతోష్ కుమార్

# కార్యకర్తలే పార్టీ బలం సంక్షేమం, బలోపేతానికి కృషి చేయాలి

- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ దిశానిర్దేశం
- కొందుర్గ్ మండల బీఆర్ఎస్ శ్రేణులతో మాజీ
- ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆత్మీయ సమావేశం



వార్త పత్రిక షాద్ నగర్ మార్చ్29:కొందుర్గ్ మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులతో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సంక్షేమం, కార్యకర్తల అభ్యున్నతి ప్రధాన లక్ష్యాలుగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కీలకమని, గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు శక్తివంతమైన వ్యవస్థను నిర్మించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కార్యకర్తల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రజలకు చేరువవుతూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అలాగే బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా వివరించాలని సూచించారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసి విజయపథంలో నడిపేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, సీనియర్ నాయకులు రెడ్డి నర్సింలు, రాజరామేశ్వర్ రెడ్డి, బంధులాల్, దర్గా రామచంద్రయ్య తదితరులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదలకు ప్రాణాధారం... సీఎం సహాయనిధి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ చేతుల మీదుగా అందజేత





వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, మార్చి 29:పేద ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పిస్తూ మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి కీలక పాత్ర పోషిస్తోందని బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పేర్కొన్నారు.అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన చికిత్స కోసం ఎదురు చూస్తున్న ఇద్దరు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన ఎల్ఓసీ పత్రాలను ఆదివారం చింతల్‌లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే అందజేశారు.
ఈ సందర్భంగా 131-కుత్బుల్లాపూర్ డివిజన్‌కు చెందిన గుద్దిటి రామాంజనేయులు కు రూ.75,000, 127-రంగారెడ్డి నగర్ డివిజన్‌కు చెందిన రాజబోయిన చంద్రయ్య కు రూ.2,00,000 మంజూరైన ఎల్ఓసీ పత్రాలను ఆయా డివిజన్ నాయకుల ద్వారా అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు సీఎం సహాయనిధి గొప్ప ఆపన్నహస్తమని, ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. అవసరమైన వారికి మరింతగా సహాయం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సుధాకర్, కిషోర్ చారి, శ్రీనాధ్, నార్లకంటి బాలయ్య, ఎర్వ సాయి కిరణ్ (బంటి), అర్షద్, ఎండీ నసీరుద్దీన్, ఆంజనేయులు, రమణా రెడ్డి, కొత్త నర్సింహా రెడ్డి, జయం చారి, కళ్లెం శ్రీనివాస్, అల్లావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# రంజి క్రికెట్ ప్లేయర్ అభినందించిన మంత్రి సోదరుడు వాకిటి శేషగిరి..

వార్తాపత్రికమహబూబ్నగర్ జిల్లా : కేంద్రంలోని బండ్లగేరికి చెందిన గణేష్ నిరుపేద వ్యవసాయ కుటుంబం చిన్నప్పటి నుండి క్రికెట్ ఆటతో పలువరి మన్ననలు పొందుతూ అందరిని అకార్షిస్తూ చక్కట్టి ఆటతో ఇటీవల జరిగిన రంజి ట్రోఫీలో మన హైదరాబాద్ టీం తరుపున సెలెక్ట్ అయ్యి ఆడడం జరిగింది అదేవిదంగా ఇంగ్లాండ్ కౌంటి క్రికెట్ లో ఆడి మంచి ప్రదర్శన కనబరుచడం జరిగింది.. ఈ సందర్భంగా మంత్రి సోదరుడు మీడియా తో మాట్లాడుతూ పల్లె కెరటం గణేష్ ని అభినందిస్తూ ఇంకా మంచిగా ఆడి ఫ్యూచర్లో మన భారత టీం కు ఎంపిక కావాలని తమ వంతు సహకారం ఎప్పటికి ఉంటుందని గణేష్ కి సూచించరు
ఈ కార్యక్రమంలో ఉషా కుమార్ అశోక్ పాల్గొన్నారు

# బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న బండి రమేష్

- బలహీన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది: బండి రమేష్
- రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఈదమ్మ, రేణుక ఎల్లమ్మ జాతర



వార్తాపత్రిక, కూకట్ పల్లి, మార్చి 29;మూసాపేట్ రజక సంఘం ఆహ్వానం మేరకు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈదమ్మ, శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి రమేష్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. రజక సంఘం వంటి బలహీన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రజకుల సంక్షేమానికి ప్రత్యేక పథకాలు, ఉపాధి అవకాశాలు, సబ్సిడీలు అందించామని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి వర్గానికి సమాన న్యాయం జరిగేలా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని స్పష్టం చేశారు.అలాగే స్థానిక దోబీఘాట్ వద్ద ఉన్న సమస్యలను స్వయంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు పటోళ్ల నాగిరెడ్డి, కుత్బుల్లాపూర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంజీవరెడ్డి, బుచ్చిబాబు, రజక సంఘం నాయకులు నోముల యాదగిరి, నోముల స్వామి నరేష్, సత్యనారాయణ, తోట మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో
# తుడుం దెబ్బ ఉద్యమాన్ని ఆపలేరు

- భద్రాద్రి జిల్లా నుండి మహబూబాబాద్ జిల్లాలో గూడూరు వస్తున్నా
- ఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మైపతి
- అరుణ్ కుమార్ దారం రమేష్ ముక్తిరాజు
- అక్రమ అరెస్టులను వెంటనే రద్దు చెయ్యాలి



ములుగు జిల్లా (ప్రతినిధి) వార్త పత్రిక :మహబూబాబాద్ జిల్లా కమిటీ నిర్మాణం కోసం వెళు న్న సమయంలో, బయ్యారం పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాము. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఆదివాసుల హక్కులను అణచివేయడం, వారి గొంతును నొక్కివేయడం దురదృష్టకరం. ఈ విధమైన చర్యలు ప్రభుత్వ యంత్రాంగంపై ప్రజల్లో అనుమానాలు కలిగిస్తాయిఆదివాసుల హక్కులను కాలరాయడానికి జరుగుతున్న కుట్రలను తక్షణమే ఆపాలి అక్రమ అరెస్టులను వెంటనే రద్దు చేసి, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాం ప్రజా ప్రజాస్వామ్య దేశంలో ఉన్నామా పాకిస్తాన్ లో ఉన్నామా ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి తెలంగాణ

## దూస్ కల్ గ్రామ వయోజనులకు ఉల్లాస్-పరీక్ష





వార్త పత్రిక షాద్ నగర్ మార్చ్ 29:మహిళా సంఘాల్లో ఉన్న నిరక్షరాస్యులైన వయోజన మహిళలను అక్షరాస్యులుగా మార్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేకంగా ఉల్లాస్ (అండర్ స్టాండింగ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ అన్ ఇన్ సొసైటీ) పథకాన్ని అమలులోకి తెచ్చింది. ఈ పథకాన్ని విద్యాశాఖ, సెర్ప్ ఉమ్మడి బాగస్వామ్యంతో కొనసాగిస్తున్నారు.

రెండు నెలల క్రితం ప్రారంభమైన ఈ కార్యక్రమంలో దూస్ కల్ గ్రామంలోని నిరక్షరాస్యులతో 15 నుంచి 20 మంది చొప్పున గ్రూపులను ఏర్పాటు చేసి ఆ గ్రామంలో మహిళా సంఘాల్లో అక్షరాస్యులైన వారిని వాలంటీర్లుగా ఎంపిక చేసి నిరక్షరాస్యుల గ్రూపులను కేటాయించి వారికి రాత్రిపూట చదువు చెప్పిస్తున్నారు. మహిళలందరూ ఆ తరగతులకు నిత్యం హాజరై వినియోగించుకోవాలని వారందరికీ కావల్సిన అభ్యాససామాగ్రిని అందించడంతో పాటు పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చినవారికి తన తరపున ప్రత్యేక బహుమతులు ప్రోత్సాహకంగా అందిస్తానని దూస్ కల్ గ్రామ సర్పంచ్ జ్యోతిర్మయి ఆంజనేయులు ప్రకటించారు.

ఇందులో భాగంగా ఉల్లాస్ శిక్షణార్థులకు ఈ రోజు ఆదివారం నాడు బడి ప్రాంగణంలో ప్రత్యేక పరీక్షను నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షకు దాదాపు 50 మంది మహిళలు హాజరయ్యారు. ఇట్టి కార్యక్రమంలో మహిళా సంఘాల సి.సి. మల్లేశం, ఉల్లాస్ కో - ఆర్డినేటర్ సర్ఫరాజ్ అన్వర్,వి ఓ ఏ లు లక్ష్మి, ఫౌజియా, వాలంటీర్స్ - శిరీష యాదమ్మ, జ్యోతిలు మరియు మహిళాసంఘాల మహిళలు పాల్గొని విజయవంతం చేశారు.

## చిన్నకొండూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా బక్క మల్లయ్య



చౌటుప్పల్, మార్చి 29,(వార్త పత్రిక) :చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బక్క మల్లయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బక్క మల్లయ్య మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేశానని ఒకసారి వార్డ్ సభ్యునిగా కాంగ్రెస్ పార్టీ నాకు అవకాశం కల్పించిందని మళ్లీ నాపై నమ్మకంతో నాకు అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ నా ఎన్నికకు సహకరించిన చిన్న కొండూరు గ్రామ సర్పంచ్ తిగుళ్ల చంద్రయ్య కి,ఉపసర్పంచ్ గడ్డం సత్తయ్య కి, మాజీ సర్పంచులకు మాజీ గ్రామ శాఖ అధ్యక్షులకు వార్డు మెంబర్లకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదములు తెలియజేసుకుంటూ చిన్న కొండూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని మునుగోడు శాసనసభ్యులు కొమ్మిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహాయ సహకారాలతో చిన్న కొండూరు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడుపుతామని కష్టపడ్డ ప్రతి కార్య కర్త కు పదవులు వచ్చేటట్లు మండల శాఖకు తెలియజేస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మంగపేటలో ఘనంగా తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం



ములుగు జిల్లా((ప్రతినిధి) వార్త పత్రిక :మంగపేట ఏటూరు నాగారం తాడ్వాయి గోవిందరావు పేటలలో ఘనం గా తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించినట్లు తెలుగు దేశం పార్టీ ములుగు జిల్లా నాయకులు దరావత్ దేవా నాయక్ తెలిపారు

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు విఫలమైనందున ములుగు జిల్లా ప్రజలు ఇప్పుడు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారు తెలుగు దేశం పార్టీ క్రమ శిక్షణ పార్టీ ప్రజలు మరల తెలుగు దేశం పార్టీ వైపు ఎదురుచూస్తున్నారు ప్రజల ఆలోచనలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ములుగు జిల్లాలలో తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు శ్రమించి పార్టీ నిర్మాణం చేసి రాబోయే ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందాలని అప్పుడే అవినీతి లేని ఆదర్శవంతమైన పాలన అందిస్తామని పేదలకు బడుగు బలహీనవర్గాలకుసముచిత న్యాయ జరుగు తుంది అని ములుగు జిల్లా తెలుగదేశం పార్టీ నాయకులు దేవా నాయక్ తెలిపారు పేదల పెన్నిధి పేదల కోసం పోరాటం చేసిన వారని నిరుపేదలను గెలిపిస్తే పోరాట పంథాను మార్చి ఇప్పుడు లాండ్ సాండ్ మణి మాఫియాగా మారి దోచుకోవడంలో వెనుకాడడం లేదని దేవా నాయక్ గుర్తు చేశారు ఈ కార్యక్రమం లో శ్రీనివాస్ రెడ్డి. నాయుడు సత్యనారాయణ హరి ప్రసాద్ కృష్ణారావు నాగేశ్వర్ రావు రమేష్ తదిరులు పాల్గొన్నారు

## నీటి సమస్య పరిష్కారమే లక్ష్యం : సర్పంచ్ పద్మ జగన్



పాపన్నపేట, మండలం మార్చి 29:(వార్త పత్రిక ప్రతినిధి) :వేసవిలో గ్రామ ప్రజలకు నీటి సమస్యలు లేకుండా తగు చర్యలు చేపట్టినట్లు కొత్తపల్లి సర్పంచ్ కుమ్మరి పద్మ జగన్ తెలిపారు. ఆదివారం గ్రామం లోని 8 వార్డు,5 వార్డులో నూతన మోటార్లు,స్టార్టర్లు బిగించారు. ఈసంద ర్భంగా ఉపసర్పంచ్ వాంకిడి రాము,వార్డు సభ్యులు ..సుజాత, రామక్రిష్ణ ,దుర్గ య్య,లక్ష్మి, నా య కులు కృష్ణ,శ్రీను. కుమార్, నరహరి,ఎల్లప్ప,మల్లేశం తదితరులు ఉన్నారు.

# మద్యపానం వల్ల ఛిన్నాభిన్నమవుతున్న చాలా కుటుంబాలకు ఇది ఒక హెచ్చరిక

**- మద్యపానం అనేది కేవలం ఒక వ్యక్తికి సంబంధించిన అలవాటు మాత్రమే కాదు అది ఒక అందమైన కుటుంబాన్ని కూకటివేళ్లతో సహా పెకిలించివేసే ఒక సామాజిక మహమ్మారి**

**తాగేది నేను, నా ఆరోగ్యం నా ఇష్టం అని అనుకోవడం ముమ్మాటికీ స్వార్థమే అవుతుంది**




ములుగు జిల్లా (ప్రతినిధి) వార్త పత్రిక :ప్రపంచంలో ప్రతి ఒక్కరూఎందుకంటే ఒక వ్యక్తి తాగే ప్రతి చుక్క మద్యం అతని వెనుక ఉన్న కుటుంబ సభ్యుల కన్నీటి బొట్టుతో సమానం

ఆ వ్యక్తి యొక్క ఆర్థిక పతనం మరియు అభద్రత మద్యానికి బానిసైన వ్యక్తి తన సంపాదనలో సింహభాగాన్ని మత్తు కోసమే ఖర్చు చేస్తాడు . దీనివల్ల ఇంట్లో కనీస అవసరాలైన ఆహారం బట్టలు మరియు పిల్లల చదువులకు డబ్బులు ఉండవు అప్పుల పాలు కావడం, ఉన్న ఆస్తులను అమ్ముకోవడం వల్ల కుటుంబం ఆర్థికంగా దివాళా తీస్తుందియజమాని సంపాదన అంతా మద్యాన్ని మేపడానికే సరిపోతే ఆ కుటుంబం రేపు ఎలా బ్రతుకుతుంది పిల్లల భవిష్యత్తుపై ప్రభావంమద్యానికి బానిసైన తండ్రిని చూస్తూ పెరిగే పిల్లలు మానసిక వేదనకు గురవుతారు ఇంట్లో నిత్యం జరిగే గొడవలు అవమానాలు వారి చదువుపై మరియు ప్రవర్తనపై తీవ్ర ప్రభావం చూపుతాయి

సమాజంలో వారు తలదించుకోవాల్సి వస్తుంది ఒక తండ్రిగా వారికి ఆదర్శంగా ఉండాల్సింది పోయి వారి భవిష్యత్తును చీకట్లోకి నెట్టడం ఎంతవరకు న్యాయశీఆవ్యక్తి ఆరోగ్య క్షీణత మరియు అకాల మరణం వల్ల మద్యం సేవించడం వల్ల కాలేయం గుండె మరియు మూత్రపిండాలు పాడవుతాయి వ్యక్తి అకాల మరణం చెందితే, ఆ కుటుంబం దిక్కులేనిది అవుతుంది భార్య వైధవ్యాన్ని ముక్కుపచ్చలారని పిల్లలు అనాథరికాన్ని అనుభవించాల్సి వస్తుంది మీరు లేని లోటును ఏ సంపద తీర్చలేదు కానీ మీరు ఉన్నప్పుడే కుటుంబాన్ని రోడ్డున పడేయడం దారుణం త్రాగుబోతు అని ముద్ర పడిన వ్యక్తిని సమాజం గౌరవించదుఆప్రభావం కుటుంబంపై కూడా పడుతుంది శుభకార్యాలకు వెళ్లాలన్నా, నలుగురిలో కలవాలన్నా ఆ కుటుంబ సభ్యులు భయపడతారు వ్యక్తిగత గౌరవంతో పాటు కుటుంబ గౌరవం కూడా బజారున పడుతుందిమద్యం ఇచ్చే మత్తు క్షణికం కానీ అది మిగిల్చే కష్టం జీవితకాలం ఒక్కసారి ఆలోచించండి మీరు లేని పక్షంలో మీ భార్యాపిల్లల పరిస్థితి ఏమిటి? వారిని ఎవరు ఆదుకుంటారు? మీ మీద ఆధారపడిన ప్రాణాల కోసం, మీ వంశ గౌరవం కోసం మద్యానికి దూరంగా ఉండండి మీరు మారితేనే మీ కుటుంబం వెలుగుతుంది.

కేవలం ఆర్థికంగానే కాకుండా, మానసికంగా మరియు సామాజికంగా మద్యం ఒక మనిషిని ఎలా దిగజారుస్తుంది

మద్యం సేవించిన వ్యక్తి తన విచక్షణ కోల్పోతాడు. చిన్న చిన్న విషయాలకే ఇంట్లో భార్యాపిల్లలపై అరవడం, కొట్టడం వంటి పనులు చేస్తాడు. దీనివల్ల ఆఇంట్లో శాంతి ఉండదు పిల్లలు తండ్రిని చూసి భయపడే పరిస్థితి వస్తుంది. ప్రేమ ఉండాల్సిన చోట భయం అసహ్యం చోటు చేసుకుంటాయి

డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు తాగిన మైకంలో వాహనం నడిపి ప్రాణాలు కోల్పోతే ఆవ్యక్తి కుటుంబం వీధిన పడుతుంది ఒకరి తప్పు వల్ల ఒక కుటుంబం మొత్తం అనాథలవ్వడం ఎంతో దారుణం

తండ్రి తాగుబోతు అయితే ప్రభావం పిల్లల పెళ్లిళ్ల మీద వారి ఉద్యోగాల మీద కూడా పడుతుంది సమాజం వారిని తక్కువ చేసి చూస్తుంది తండ్రి లాగే కొడుకు కూడా అవుతాడేమో అనే అపవాదును ఆ పిల్లలు మోయాల్సి వస్తుంది మీరు చేసే తప్పుకు మీ పిల్లలు శిక్ష అనుభవించడం న్యాయమా?

సమాజంలో గుర్తింపు కోల్పోవడంతాగిన వ్యక్తి పడి ఉంటే కనీసం పలకరించే నాధుడు ఉండడు గౌరవప్రదమైన వ్యక్తులు అటువంటి వారితో మాట్లాడటానికి ఇష్టపడరు చదువుకున్న వారు తెలివైన వారు కూడా మద్యానికి బానిసై తమ విలువను పోగొట్టుకుంటున్నారుమీరు మారాలి అనుకుంటే ఈచిన్న ఆలోచన చేయండి మీరు తాగాలని అనిపించినప్పుడు ఒక్కసారి మీ భార్యాపిల్లల ముఖాలను లేదా మీ తల్లిదండ్రుల ముఖాలను తలచుకోండి నెలకు మీరు మద్యం కోసం ఎంత ఖర్చు చేస్తున్నారో లెక్కేయండి ఆడబ్బుతో మీ పిల్లలకు ఎంత మంచి భవిష్యత్తు ఇవ్వచ్చో ఆలోచించండి మద్యం మానేస్తే మీ ఆరోగ్యం మెరుగుపడుతుంది, మీ ఆయుష్షు పెరుగుతుంది మీ కుటుంబంతో గడిపే సమయం పెరుగుతుంది మీరు తాగేది మద్యం కాదు మీ కుటుంబం యొక్క రక్తాన్ని! మీరు పోగొట్టుకుం టున్నది డబ్బు మాత్రమే కాదు మీ పిల్లల బంగారు భవిష్యత్తునుమద్యం మానేయడం అసాధ్యం కాదు దృఢ సంకల్పం ఉంటే ఏదైనా సాధ్యమే మీకోసం కాకపోయినా మీ వెనుక ఉన్న మీ కుటుంబం కోసం మీ పిల్లల నవ్వుల కోసం ఈ రోజే మద్యానికి స్వస్తి పలకండి నిశ్శబ్ద హంతకి సమాజంపై దాని ప్రభావం కేవలం అనారోగ్యం మాత్రమే కాదు మద్యం ఒక మనిషిలోని మంచితనాన్ని, విచక్షణను ఎలా చంపేస్తుశీదో అర్థం చేసుకోవడం మంచిదిఆత్మగౌరవం కోల్పోవడం

మద్యం సేవించిన వ్యక్తి తనపై తనకే నియంత్రణ కోల్పోతాడు రోడ్ల మీద పడిపోవడం అసభ్యంగా మాట్లాడటం వల్ల సమాజంలో నవ్వులపాలవుతాడు ఒకప్పుడు గౌరవంగా బతికిన వ్యక్తి తాగిన మైకంలో చేసే పనుల వల్ల తన పరువును తానే బజారున పడేసుకుంటాడు ఆఅవమానం కేవలం అతనికే కాదు అతని భార్యాపిల్లలకు కూడా శాపంగా మారుతుంది

ఉపాధి మరియు కెరీర్ నాశనంమద్యానికి బానిసైన వ్యక్తి పని మీద శ్రద్ధ పెట్టలేడు ఆఫీసులకు సరిగ్గా వెళ్లకపోవడం పనుల్లో తప్పులు చేయడం వల్ల ఉద్యోగం కోల్పోయే ప్రమాదం ఉంది దీనివల్ల ఆదాయం ఆగిపోయి కుటుంబం పూట గడవని స్థితికి చేరుకుంటుంది రెక్కాడితే గానీ డొక్కాడని కుటుంబాల్లో ఇది మరీ దారుణంమద్యం మత్తులో మనిషికి ఏది తప్పో ఏది ఒప్పో తెలియదు గొడవలకు దిగడం ఇతరులను గాయపరచడం వంటి పనుల వల్ల పోలీస్ కేసులు కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుంది దీనివల్ల జైలు పాలు కావడమే కాకుండా కుటుంబం మొత్తం కోలుకోలేని దెబ్బ తింటుంది వృద్ధాప్యంలో తల్లిదండ్రుల వేదనకన్న కొడుకు ప్రయోజకుడై తమను సాకుతాడని ఆశపడే వృద్ధ తల్లిదండ్రులకు కొడుకు తాగుబోతు కావడం ఒక నరకంలా మారుతుంది వారి చివరి దశలో వారికి అండగా ఉండాల్సింది పోయి వారిని మానసిక క్షోభకు గురి చేయడం ఎంతవరకు సమంజసం? నా కొన్ని సూచనలు స్నేహితులను మార్చండి మీకు తాగే అలవాటు ఉన్న స్నేహితులకు దూరంగా ఉండండి మిమ్మల్ని ప్రోత్సహించే వారికంటే మిమ్మల్ని మందలించే వారితో స్నేహం చేయండి ప్రత్యామ్నాయాలు వెతకండి తాగాలని అనిపించినప్పుడు పండ్ల రసాలు లేదా మంచి ఆహారం తీసుకోండి ఏదైనా పనిలో నిమగ్నమవ్వండి. డబ్బును ఆదా చేయండి మద్యం కోసం పెట్టే ఖర్చును ఒక డబ్బాలో వేయండి నెల చివరలో ఆడబ్బుతో మీ పిల్లలకు ఏదైనా బహుమతి కొనివ్వండి ఆసంతోషం ముందు మద్యం ఇచ్చే కిక్కు చాలా చిన్నదిగా అనిపిస్తుంది వైద్య సహాయం అవసరమైతే డీ-అడిక్షన్ సెంటర్ల సహాయం తీసుకోండి ఇది బలహీనత కాదు ఒక వ్యాధి నుండి బయటపడటానికి చేసే ప్రయత్నం వతకండి

మీ చేతిలో ఉన్న గ్లాసులో ఉన్నది మద్యం కాదు మీపిల్లల కన్నీళ్లు మీరు వెలిగించే సిగరెట్ లేదా తాగే మందు మీ ఆయుష్షునే కాదు మీ కుటుంబ దీపాన్ని కూడా ఆర్పేస్తుంది

ఒక్క క్షణం ఆలోచించండి రేపు మీరు లేకపోతే మీ ఇంటి పరిస్థితి ఏమిటి? మీ పిల్లల భవిష్యత్తు ఎవరి చేతుల్లో ఉంటుంది? ఆభయం మిమ్మల్ని మార్చాలి

# జర్నలిస్టులకు ఉచిత కంటి వైద్య శిబిరం మదన్ సూపర్ స్పెషాలిటీ ఐ ఆసుపత్రి

**- మీనాక్షమ్మ ఫౌండేషన్ రవికాంత్ రమణ సౌజన్యంతో కార్యక్రమం**

వార్త పత్రిక ప్రతినిధి అనంతపురం :లిఅనంతపురం మదన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్ నందు జర్నలిస్టుల కు ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభమవుతుందిమచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులులిఆంధ్రప్రదేశ్ వర్కింగ్జర్నలిస్ట్ యూనియన్

సత్య సాయి అనంతపురం జిల్లా లోని వర్కింగ్ జర్నలిస్టుల అందరికీ కంటి ఆరోగ్యం కొరకు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీ మీనాక్షమ్మ ఫౌండేషన్ రవికాంత్ రమణ గారి సౌజన్యము సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఈ నెల 29 వ తారీకున ఆదివారం అనంతపురం నగరంలోని మదన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్ నందు ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుంది డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి పర్యవేక్షణలో కంటి శిబిరం జరుగుతుంది రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి




తెలిపారుఅనంతపురం ప్రెస్ క్లబ్ లో జరగాల్సిన ఉచిత కంటి వైద్య శిబిరం మదన్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి మార్చడమైనది జర్నలిస్టులందరూ గమనించగలరు

వర్కింగ్ జర్నలిస్టులందరూ నేరుగా విద్యుత్ నగర్ 80 అడుగుల రోడ్డులో గల మదన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్ లో ఉదయం 9 గంటల నుంచికార్యక్రమం జరుగుతుంది ఉచిత కంటి శిబిరం జరుగుతుంది. నేరుగా హాస్పిటల్ కి వచ్చి చెక్ చేసుకోగలరు ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని రావలెను

వర్కింగ్ జర్నలిస్టులకు వారి కుటుంబ సభ్యులకు ఉచిత కంటి పరీక్షల అద్దాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్ట్ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి తెలిపారు జిల్లాలోనివర్కింగ్ జర్నలిస్టుల తో పాటు వారి తల్లిదండ్రులు వారి పిల్లలు కూడా ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. అవసరమైతే కంటి అద్దాలు కంటి ఆపరేషన్లు సైతం ఉచితంగా చేయడం జరుగుతుందని మచ్చా రామలింగా రెడ్డి తెలిపారు

# జై గోమాత గోపాల్స్ ఆధ్వర్యంలో గో సండే

## కార్యక్రమం వేదం నేర్చుకునే విద్యార్థులతో





వార్త పత్రిక షాద్ నగర్ మార్చ్ 29:షాద్ నగర్ లో మొదటిసారి గో సండే కార్యక్రమం శ్రీకృష్ణ గోశాల చౌడమ్మ గుట్ట షాద్ నగర్ లో పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది గోమాతల పైన అవగాహన కల్పిస్తూ పిల్లలు, పెద్దలు, యువత అందరు కలిసి గోశాల శుభ్రపరచడం జరిగింది శుభ్రపరచిన గోమయంతో విభూది తయారు చేయడం కోసం గోమాలడ్డులు చేయడం జరిగింది మరియు ఈ కార్యక్రమంలో స్థానిక ఆవులని రక్షించడం మరియు గ్రామీణ జీవనోపాధి స్థిరంగా అభివృద్ధి చెందడం కోసం అవగాహన కల్పించడం జరిగింది...

సహజ వైద్యం, పర్యావరణ పరిరక్షణ, గో ఆధారిత వ్యవసాయం, సహజ జీవన విధానం, ప్లాస్టిక్ రహితం గురించి అవగాహన కల్పించడం జరిగింది.

వేద విద్యార్థుల మధ్య వేద మంత్రాలతో గోమాత పూజని షాద్నగర్ పెద్దలు సమక్షంలో చేయడం జరిగింది.కార్యక్రమానికి గోపాల్స్ తెలుగు రెండు రాష్ట్రాల అధ్యక్షులు శివకుమార్ మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు మల్లేష్ గడ్డల వేద పాఠశాల ప్రధాన అధ్యాపకులు సంగయ్య స్వామి ఆధ్వర్యంలో షాద్ నగర్ వేద పాఠశాల విద్యార్థులు, విశ్వహిందూ పరిషత్ నాయకులు బండారి రమేష్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, కౌన్సిలర్ మురళీమోహన్ (అప్పి) గోశాల నిర్వాహకులు శ్రీశైలం గౌడ్ లక్ష్మయ్య సజ్జల కాశీనాథ్ ఆలయ అర్చకులు రఘుపతి దిడ్డి గోపాల్ నారాయణ గో ఆధారిత వ్యవసాయదారులు శశిధర్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి గురుస్వామిసాయి ప్రసాద్ రెడ్డిగొంగల్ల సాయి కుమార్ విట్యాల నందు కన్జ్యూమర్ రైట్స్ ప్రవీణ రమాదేవి రెడ్డి, ప్రవీణ్ గీతారాణి, గోపాల్స్ హైదరాబాద్ వాలంటీర్ లిఖిత్ కుమార్ మరియు గంగాధారి పల్లి గ్రామ యువకులు, షాద్ నగర్ పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# అవినీతి చట్టబద్ధత కోసమే అసెంబ్లీ తీర్మానం

**– వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి**

వార్తాపత్రిక ప్రతినిధి అనంతపురం :అమరావతి రాజధాని పేరుతో ముఖ్యమంత్రి చంద్రబాబు కొనసాగిస్తున్న అవినీతిని చట్టబద్ధత చేసుకోవడం కోసమే అసెంబ్లీలో తీర్మానం చేశారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. ఆదివారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అమరావతికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదని, రాజధాని పేరుతో చేస్తున్న దోపిడీనే ప్రశ్నిస్తున్నామని స్పష్టం చేశారు. ఇంకా ఆయన ఏమన్నారంటే..! అసెంబ్లీలో అమరావతి రాజధానికి చట్టబద్ధత పేరుతో కూటమి నాయకులు హైడ్రామా నడిపారురాష్ట్ర విభజన తర్వాత 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఆ ఐదేళ్ల పాటు అమరావతిలో అభివృద్ధికి ఖర్చు చేసింది కేవలం రూ.5 వేల కోట్లు. తాత్కాలిక సచివాలయం, తాత్కాలిక హైకోర్టు పేరుతో కాలం గడిపారు. 2024లో మళ్లీ అధికారంలోకి వచ్చాక అమరావతి రాజధానిలో అభివృద్ధి అంటూ రూ.48 వేల కోట్లు అప్పుచేశారు. గతంలోనే రాజధాని కోసం 50 వేల ఎకరాలు సేకరించారు. ఇప్పుడు మళ్లీ 30 వేల ఎకరాలు సేకరిస్తున్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని విమర్శించడమే కోసమే అసెంబ్లీ సమావేశం పెట్టారు. మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అవుతారన్న భయం వాళ్లలో స్పష్టంగా కనిపిస్తోంది. రాష్ట్ర విభజన అనేది అన్యా యంగా జరిగింది. ఏపీలో కోస్తా, ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలున్నాయి. విభజన చట్టంలో మనకు హక్కుగా రావాల్సిన వాటిపై అసెంబ్లీలో ఎందుకు తీర్మానం చేయలేదు? 2014లో బీజేపీ, జనసేన మద్దతుతో టీడీపీ అధికారంలోకి వచ్చింది. మూడున్నరేళ్లు గడిచాక మళ్లీ విడిపోయారు.



రాజధాని అమరావతిపై గతంలో పవన్‌కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు ఏంటో అందరికీ తెలుసు. అమరావతి ఒక వర్గానికి పరిమితం అవుతోందని చెప్పలేదా? గతంలో పోలవరం ప్రాజెక్ట్‌ను చంద్రబాబు ఏటీఎంగా వాడుకున్నారని సాక్షాత్తూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ విమర్శించారు. ఈ రోజు అమరావతిలోనూ అదే జరుగుతోంది. అవినీతిని చట్టబద్ధం చేసుకుంటున్నారు.
మొదట ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత అభివృద్ధి అంతా ఒకే చోట కేంద్రీకృతం అయ్యింది. గత అనుభవాల దృష్ట్యా మరోసారి ప్రాంతీయ విభేదాలు రాకూడదన్న ఆలోచనతో అమరావతిని శాసన రాజధాని, విశాఖను పరిపాలన రాజధాని, కర్నూలును న్యాయ చేసి సమగ్ర అభివృద్ధి చేయాలని వైఎస్ జగన్ భావించారు. అమరావతి రాజధాని కోసమే కాదు.. విభజన చట్టంలో పేర్కొన్న హామీల అమలు కోసం అసెంబ్లీలో తీర్మానం చేయాలి. రైల్వే జోన్ కోసం..విశాఖ ఉక్కు కోసం..ప్రత్యేక హోదా కోసం..పోలవరం కోసం..రాయలసీమ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కోసం తీర్మానం చేయాలి. వీటి గురించి పట్టించుకోకుండా డైవర్షన్ పాలిటిక్స్ ఏంటి? విభజన చట్టం ప్రకారం రాజధాని నిర్మాణం బాధ్యత కేంద్రానిది కాదా? పోలవరం ప్రాజెక్ట్ ఎత్తు 45.72 మీటర్లు ఉండాల్సి ఉంటే దాన్ని 41.15 మీటర్లకు కుదిస్తున్నారు. ప్రాజెక్ట్‌ను కుదిస్తే 190 టీఎంసీల నిల్వ సామర్థ్యం సాధ్యమవుతుందా?

రాష్ట్రమంటే అమరావతి ఒక్కటే కాదు. ఇప్పటికే రూ.50 వేల కోట్లు అప్పు చేశారు. మళ్లీ రూ.50 వేల కోట్లు అప్పు చేసి ప్రజలపై భారం మోపడం ఏంటి?అత్యంత వెనుకబడిన రాయలసీమ గురించి ఆలోచించరా? గతంలో కర్నూలుకు వచ్చిన లా యూనివర్సిటీని తరలిం చేశారు. హైకోర్టు అమరావతికి పంపారు. ఎయిమ్స్ వస్తే మంగళగిరికి తీసుకెళ్లారు. రాజధాని 'అమరావతి వద్దే' అంటూ అసెంబ్లీలో తీర్మానం వెనుక అవినీతి దాగుంది. రాజధాని ప్రకటనకు ముందే అప్పటి మంత్రులు, టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున అక్కడ భూములు కొన్నారు. ఇప్పుడు రేట్లు పెంచుకోవడం కోసం 'అమరావతి వద్దే' అంటూ చట్టబద్ధం చేసుకుంటున్నారు. ప్రజలు ఈ ప్రభుత్వాన్ని ఎన్నుకుంది రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడానికా? గెలుపు, ఓటములు అనేవి సహజం. 2019లో మీరు 23 సీట్లకే పరిమితం అయ్యారు. మళ్లీ అధికారంలోకి రాలేదా? గెలుపు ఎవరిది అనేది మీరు కాదు, ప్రజలు నిర్ణయిస్తారు. మళ్లీ జగన్ వస్తాడన్న భయంలో కూటమి నేతల్లో ఉంది. అందుకే 'వైకుంఠపాళి' అడొద్దంటూ మాట్లాడుతున్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ను పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నాం. కర్నూలులో హైకోర్టు, లా యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి. హంద్రీనీవాను విస్తరించాలి.
కేంద్ర ప్రభుత్వం ఏపీపైనే ఆధారపడి నడుస్తోంది. ఇంతకంటే మంచి అవకాశం మళ్లీ రాదు. విభజన చట్టంలోని హామీలను నెరవేర్చడానికి కేంద్రంపై చంద్రబాబు ఒత్తిడి తీసుకురావాలి. ఈ మేరకు తీర్మానం చేసి పంపండి.
రాష్ట్ర విభజన సమయంలో పార్లమెంట్‌లో వైఎస్ జగన్ కనిపించలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అపద్ధాలు చెప్పారు. విభజనకు వ్యతిరేకంగా 'స్టాప్ డివిజన్ ఆఫ్ ఏపీ' అంటూ వైఎస్ జగన్ నిరసన తెలియజేశారు. ఆరోజు నేను ఎంపీగా ఉన్నా. ఇకనైనా చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, లోకేష్, కూటమి నాయకుడు చౌకబారు విమర్శలు మానుకోండి.

# రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ అన్న సూచనల మేరకు

**– హన్మకొండలోని ప్రైవేట్ గార్డియన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రానా రమేష్ కుమారుడు మేడారం శ్రీ సమ్మక్క ప్రధాన పూజారి సిద్దబోయిన రానా రమేష్ కుమారుడిని పరామర్శించిన సహకార సంఘం మాజీ చైర్మన్ పులి సంపత్ గౌడ్ మాజీ ఎంపీటీసీ బత్తిని రాజు గౌడ్**

ములుగు జిల్లా (ప్రతినిధి) వార్త పత్రిక :తేదీ, 29.03.2026



ఆదివారం హన్మకొండలోని ప్రైవేట్ (గార్డియన్ ) ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మేడారం సమ్మక్క పూజారి యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు రాణా రమేష్ కుమారుడు ప్రమాదవశాత్తు గాయపడగా వారిని పరామర్శించి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరిన సహకార సంఘం మాజీ చైర్మన్ పులి సంపత్ గౌడ్ మాజీ ఎంపీటీసీ బత్తిని రాజు గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులుఈ కార్యక్రమంలో మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గజ్జల రాజశేఖర్ రాజు కుర్సం రవి గజ్జల సంపత్ అన్వేష్ కుర్రి నరేష్ తదితరులు పాల్గొన్నారు

# మానవ హక్కులపై అవగాహన కార్యక్రమం విజయవంతం

**– నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ ఆధ్వర్యంలో**

వార్త పత్రిక షాద్ నగర్ మార్చి 29:మానవ హక్కులు సామాజిక న్యాయం పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు నిర్వహించిన అవగాహన సదస్సు మదనపల్లిలో ఘనంగా జరిగింది. నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ మదనపల్లి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రజల నుంచి విశేష స్పందన పొందింది.ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ వైస్ చైర్‌పర్సన్ శ్రీమతి కే. వాణి సమర్థవంతంగా నిర్వహించారు. ఆమె నాయకత్వంలో జరిగిన ఈ సదస్సు మానవ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం సాధనలో కీలక సందేశాలను సమాజానికి చేరవేసింది.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ నాయకులు, మాజీ జడ్పీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, రామ చంద్ర పాల్గొని మానవ హక్కుల ప్రాధాన్యాన్ని వివరించారు. ప్రతి వ్యక్తికి సమాన హక్కులు కల్పించాల్సిన బాధ్యత సమాజంపై ఉందని, అణగారిన వర్గాల హక్కుల కోసం అందరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ ఆలిండియా ఇన్‌చార్జి మరియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బి. సర్వేందర్ మాట్లాడుతూ,"మానవ హక్కులు ప్రతి పౌరునికి సహజసిద్ధమైనవి. వాటి పరిరక్షణ కోసం ప్రజల్లో చైతన్యం కల్పించడం సంస్థ లక్ష్యం. సమాజంలో అన్యాయం, అసమానతలను తొలగించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి" అని పేర్కొన్నారు.జాతీయ నాయకులు కోట్ల రాజ్ కుమార్, కోట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో మానవ హక్కులపై అవగాహన ఇంకా పెరగాల్సిన అవసరం ఉం దని, సంస్థ చేపడుతున్న కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని చెప్పారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పోలిశెట్టి రామప్ప తన ప్రసంగంలో,
"సామాజిక న్యాయం సాధనలో యువత కీలక పాత్ర పోషించాలి. హక్కులపై అవగాహన పెంపొందితేనే సమానత్వ సమాజం నిర్మాణం సాధ్యం" అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.ఎల్. రవీందర్ నాయుడు,శ్రీమతి ఉషా నాయుడు.. మాట్లాడుతూ, మహిళల సాధికారత లేకుండా సమాజ అభివృద్ధి అసాధ్యమని, మహిళలు ముందుకు వచ్చి నాయకత్వ బాధ్యతలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బుజ్జి బాబు, జాన్, నన్నపనేని సురేష్, రవి, లహరి, కిరీటి, రూపేష్, శెట్టి రాజేష్, హైదరాబాద్ నుండి శ్రీమతి లతా రెడ్డి తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. వారు మానవ హక్కులు, సామాజిక న్యాయం అంశాలపై విభిన్న కోణాల్లో మాట్లాడి కార్యక్రమాన్ని మరింత ప్రాముఖ్యంగా నిలిపారు.కార్యక్రమం సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా కార్యక్రమానికి ఆకర్షితులై 10 మంది నూతన సభ్యులు సంస్థలో చేరగా, వారికి ఐడీ కార్డులు, నియామక పత్రాలు అందజేశారు.కే.వాణి సేవలను అతిథులు ప్రత్యేకంగా ప్రశంసించారు. మానవ హక్కులు, సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేస్తూ సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషిస్తున్న ఆమెను ఆదర్శంగా తీసుకుని మరిన్ని మహిళలు ముందుకు రావాలని వక్తలు పిలుపునిచ్చారు.
మదనపల్లి రింగ్ రోడ్ బైపాస్ సమీపంలో అట్టహాసంగా నిర్వహించిన ఈ కార్యక్రమం మానవ హక్కులపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంలో కీలకంగా నిలిచింది. సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత విస్తరించాలని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు.







# వన దుర్గమ్మ ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలి: కలెక్టర్

**– ఏడుపాయల వన దుర్గమ్మను దర్శించుకున్న మెదక్,జిల్లా కలెక్టర్ దంపతులు**
**– మంజీరా నది తీరాన వెలసిన అత్యంత మహిమాన్విత క్షేత్రం ఏడుపాయల వన దుర్గామాత ఆలయం**
**– కలెక్టర్ దంపతులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన ఆలయ ఈవో, అర్చకులు**

పాపన్నపేట, మండలం ,మార్చి 29:(వార్తాపత్రిక ప్రతినిధి) : మంజీరా నది తీరాన వెలసిన అత్యంత మహిమాన్విత క్షేత్రం ఏడుపాయల వన దుర్గ భవాని మాత ఆలయమని, భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం వనదుర్గా భవాని మాత అని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పేర్కొన్నారు. ఏడుపాయల వనదుర్గామాతను మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఈవో వీరేశం, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారి పేర ప్రత్యేక పూజలు నిర్వహించి



తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం అత్యంత గౌరవనీయమైన మందిరంగా పేర్కొన్నారు. వన దుర్గమ్మ ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ ఆయు రారో గ్యాలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా విరాజిల్లుతూ ఈ ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో అమ్మవారికి ముక్కులు చెల్లించుకుంటారన్నారు. వారి వెంట ఈవో వీరేశం, సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

# ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ రెన్యువల్‌పై శుభాకాంక్షలు



వార్త పత్రిక ప్రతినిధి కళ్యాణదుర్గం :కళ్యాణదుర్గం: రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (5ఆర్డీటీ)కి కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సీఆర్ఏ గుర్తింపు పునరుద్ధరణ కల్పించడంతో ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ట్రస్ట్ సభ్యులతో కలిసి ఆర్డీటీ ప్రోగ్రామ్ డైరెక్టర్ మాంఛో ఫెర్రర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.
అనంతపురం జిల్లాలో గ్రామీణ అభివృద్ధి, పేదల సంక్షేమంలో ఆర్డీటీ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని బద్దే నాయక్ అన్నారు. ఎఫ్‌సీఆర్ఏ రెన్యువల్‌తో విదేశీ విరాళాల ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతాయని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా మాంఛో ఫెర్రర్‌ను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సాయినాథ్, తిప్పేస్వామి, రాము, చిరంజీవి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాటేదాన్ దర్గాలో, ప్రత్యేక పూజలు నిర్వహించిన, ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్..



వార్తాపత్రిక గండిపేట్ :రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి. ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో కాటేదాన్ దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అమ్మ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నాజ్ పండుగ కార్యక్రమం విందు ఏర్పాటు చేయడం జరిగింది, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, రంజాన్ తర్వాత, వచ్చే నాజ్, చాలా ప్రత్యేకమైనది రోజు, ప్రతి సంవత్సరం కాటేదాన్ దర్గాలో పూజలు చేయడం ఆనవాయితీ, రాజేంద్రనగర్ కాంసెన్సీ ప్రజలందరికీ, మంచి జరగాలని, నాజ్ పండుగ సందర్భంగా, శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగిర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, రాజేంద్రనగర్, అతాపూర్, గండిపేట్, కు సంబంధించిన, మైనార్టీ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా ఆవిర్భావ సదస్సు

**– ముఖ్య అతిథిగా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ చైర్మన్ గౌరవ శ్రీ డాక్టర్ విశారదన్ మహరాజ్**
**– రేవంత్ రెడ్డి రాజ్యాన్ని కూల్చి పారేస్తాం**




వార్త పత్రిక షాద్ నగర్ మార్చ్ 29: ప్రజాస్వామ్యరహితంగా రాజ్యాంగ వ్యతిరేకంగా పరిపాలిస్తున్న రెడ్ల రాజ్య నిర్మాత కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి రాజ్యాన్ని రాబోయే ఎన్నికలలో భూస్థాపితం చేస్తాం.రంగారెడ్డి జిల్లా భూమిని మొత్తం రెడ్లు తమ ఆధీనంలో ఉంచుకొని దానిని భూ వ్యాపారంగా మార్చి ప్రపంచంలోనే అత్యంత ధనవంతులుగా మారి రాజకీయాన్ని శాసిస్తున్నారు. అట్లాంటి రెడ్ల భూ రాజకీయాన్ని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ కట్టడి చేసి కళ్లెం వెయ్యబోతుంది.అత్యంత వెనుకబడింది కూడా రంగారెడ్డి జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ అమాయక ప్రజలే. ఆర్థికంగా విద్యాపరంగా సామాజికంగా వెనుకబడింది కూడా వీరే.
రాష్ట్రంలో బీసీ ఎస్సీ ఎస్టీలకు ఏ సమస్య వచ్చినా అధి పరిష్కారం అయ్యేంతవరకు బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ కొట్లాడబోతుంది అని విశారదన్ మహరాజ్ మాట్లాడటం జరిగింది.ఈ సదస్సులో విశిష్ట అతీతులుగా అందే బాబయ్యా ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రో రామయ్య యాదవ్ సోషియాలజీ ఉస్మానియా యూనివర్సిటీ, ప్రో నాగం కుమార స్వామి పొలిటికల్ పాలమూరు యూనివర్సిటీ, గుడిసె బాలయ్య ముదిరాజ్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి, శివకుమార్ కౌన్సిలర్ షాద్ నగర్, తోట్ల రాఘవేంద్ర ముదిరాజ్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు, వడ్ల శేఖర్ చారి జేఏసీ జిల్లా కన్వీనర్, జంగా రజనీకాంత్ యాదవ్ జిల్లా కో కన్వీనర్, రాకేష్ జిల్లా కో ఆర్డినేటర్, ఉమాదేవి జాగృతి నాయకులు, అహ్మద్ పాషా రాష్ట్ర జేఏసీ కార్యదర్శి, టీ రవీందర్ మాజీ సర్పంచ్ షాబాద్, నర్సింలు ప్రజా చైతన్య సమితి, రమేష్ యాదవ్ కుమ్మరిగూడ మాజీ సర్పంచ్ మరియు జిల్లా మీడియా ఇంచార్జి నరేష్ వివిధ సంఘాల ప్రతినిధులు బారి ఎత్తున పాల్గొన్నారు.

# సొంత నిధులతో లైటింగ్ ఏర్పాటు



వార్తాపత్రిక గండిపేట్: బండ్లగూడ జాగిర్ కిస్మత్పూర్ 122 డివిజన్ లో యువతకు ప్రోత్సాహం ఎంకిరాల సంతోష్ గౌడ్ తన సొంత నిధులతో పునర్నిర్మాణం రాత్రి సమయంలో లైటింగ్స్ ఏర్పాటు చేశారు, త్వరలో సెటిల్ కోర్ట్ ప్రారంభం కాబోతుంది, ఎన్నో సంవత్సరాల నుండి, క్రీడా ప్రాంగణం అభివృద్ధిలో, తన వంతు సహాయ సహకారాలు, అందించడం జరుగుతుందని,వాలీబాల్ ,కరాటే కబడ్డీ షటిల్ ,క్రీడాలను ప్రోత్సహించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎంకిరాల సంతోష్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, జై భగత్ సింగ్, క్రీడాకారులు, కిస్మత్పూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేదలకు గృహ వసతి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం
## ఒకటో వార్డులో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం



చౌటుప్పల్, మార్చి 29,(వార్త పత్రిక);మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డులో నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. సుర్వి భావన పులి రాజు గౌడ్ దంపతుల ఆహ్వానం మేరకు వార్డు కౌన్సిలర్ కొసనం రాకేష్ రెడ్డి, చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్ పాల్గొని ఇంటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పేదలకు గృహ వసతి కల్పించడం ప్రభుత్వాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అనేక కుటుంబాలు సొంత ఇంటి కలను సాకారం చేసుకుంటున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు దొనకొండ కృష్ణ, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి మట్టపల్లి శ్రీశైలం, సుక్క నరసింహ, సుర్వి మహేష్ గౌడ్, బొంగు గణేష్ గౌడ్, సుక్క నరసింహ, సుర్వి జగత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## న్యాజ్ కార్యక్రమంలో బండ్లగూడ నాయకులు..



వార్తాపత్రిక గండిపేట్: రాజేంద్రనగర్ నియోజకవర్గం మత సామరస్యానికి ప్రతీక ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ఆదివారం మైలార్దేవ్లపల్లి అమ్మ గార్డెన్‌లో ఎమ్మెల్యే టి, ప్రకాష్ గౌడ్ న్యాజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని వేలాది మంది ప్రజలకు అన్నదానం నిర్వహించి, సామాజిక సేవలో తన ప్రత్యేకతను మరోసారి చాటుకున్నారు. ఈ సందర్భంగా అన్ని మతాల ప్రజలు కలిసి పాల్గొని సామరస్యాన్ని ప్రతిబింబించారు. ఈ కార్యక్రమంలో, బండ్లగూడ జాగిర్, మాజీ డిప్యూటీ మేయర్, పూలపల్లి రాజేందర్ రెడ్డి, కార్పొరేటర్లు,తలారి చంద్రశేఖర్, నాయకులు పాశం కుమార్, శ్రీకాంత్ రెడ్డి, శివ, రవి కాంత్ రెడ్డి, సంతు, తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య...



పాపన్నపేట, మార్చి 29 , వార్తాపత్రిక ప్రతినిధి ) :మనస్థాపంతో ఉరి వేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని నార్సింగి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం...గ్రామానికి చెందిన ఫిరంగి సత్యనారాయణ (50) కల్లు వ్యాపారం చేస్తూ జీవితం సాగిస్తున్నాడు.కాగా వారం రోజుల క్రితం ఈయన పెద్ద కూతురు ఎంగేజ్ మెంట్ జరిగింది.దీంతో త్వరలో పెళ్లి ఉండడంతో పెళ్లికి డబ్బులు లేక అప్పు కోసం ప్రయత్నం చేస్తున్నాడు.అప్పు ఎక్కడ దొరక్కపోవడంతో మనస్థాపం చెందిన అతను శనివారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు చుట్టూ పక్కల వెతకగా ఆదివారం ఉదయం సమయంలో గ్రామ రోడ్డు పక్కన పాడుబడిన రైస్ మిల్లులో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకొని కనిపించాడు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించి మృతుడి భార్య స్వర్ణలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## స్పెల్లింగ్ బి పోటీ పరీక్షలో జాతీయ స్థాయికి ఎంపికైన శ్రీవిద్య పాఠశాల విద్యార్థులు...



మెదక్ జిల్లా పాపన్నపేట, మండలం మార్చి 29: (వార్తాపత్రిక ప్రతినిధి) :పాపన్నపేట... స్పెల్లింగ్ బి రాష్ట్రస్థాయి పోటీ పరీక్షలో విజయం సాధించి ముగ్గురు విద్యార్థులు జాతీయస్థాయికి ఎంపికైనట్లు శ్రీవిద్య పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా వెల్లడించారు.. ఆదివారం నాడు హైదరాబాద్ లోని రామంతాపూర్ లో టీఎస్ గ్రామర్ హైస్కూల్లో విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి స్పెల్లింగ్ బి పోటీ పరీక్షలు నిర్వహించారు... ఈ పరీక్షలలో మెదక్ జిల్లా పాపన్నపేట నుండి శ్రీవిద్య పాఠశాల విద్యార్థులు నలుగురు పాల్గొన్నారు.. వీరిలో ఫస్ట్ కేటగిరీలో పి. మనోహర్ ప్రథమ బహుమతి .. శ్రేష్టాక్షర ద్వితీయ బహుమతి , అక్షిత్ . కేటగిరి టు లో ద్వితీయ బహుమతి సాధించి.. జాతీయ స్థాయికి ఎంపికయ్యారు... సైపో ద్ధిన్ రేసింగ్ స్టార్ గా విజయం సాధించారు.. వీరి ఎంపికకు కృషిచేసిన ఉపాధ్యాయులు దుర్గ.. విలాస్.. జ్యోతిరాజ్ ప్రధాన్.. షీలా.. అనురాధ. అపూర్వ ల ను పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా. కరస్పాండెంట్ నిటలా క్ష్మప్ప ... సుమన్...లు అభినందించారు..

## రాష్ట్రస్థాయి వ్యాస రచన పోటీలో విజేతగా వైష్ణవి



పాపన్నపేట, మార్చి 29:(వార్తాపత్రిక ప్రతినిధి) :రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ నిర్వహించిన రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీల్లో పాపన్నపేట ఉన్నత పాఠశాలకు చెందిన కరెల్ల వైష్ణవి విజేతగా నిలిచింది.ఈ సందర్భంగా ఆదివారం హన్మకొండ లో జరిగిన వేడుకలో ప్రముఖ కవి ,సినీ గేయ రచయిత మిట్ట పల్లి సురేందర్, రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ అధ్యక్షులు చక్రవర్తుల శ్రీనివాస్ నగదు ,మెమెంటో ప్రశంసా పత్రం అందజేశారు. రాష్ట్ర స్థాయిలో విజేతగా నిలవడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ , తెలుగు ఉపాధ్యాయులు అంజాగౌడ్, నాగరాజు ,నర్సింలు అభినందించారు.

# యువ పర్వతారోహుడు భూక్య యశ్వంత్ నాయక్ మరో సాహసం

**- గోవాలోని ఎత్తైన సోన్సోగోర్ పర్వతారోహణ**
**- పర్వత శిఖరంపై త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసిన తెలంగాణ గిరిజన బిడ్డ**



వార్త ప్రతిక :-మరిపెడ :గోవాలోని ఎత్తైన సోన్సోగోర్ పర్వత శిఖరాగ్రం (1,166 మీ)పై భారత త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. తెలంగాణ రాష్ట్రం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం భూక్యా తండకు చెందిన భూక్యా రామ్మూర్తి నాయక్, జ్యోతి దంపతుల కుమారుడు యువ పర్వతారోహకుడు యశ్వంత్ నాయక్ తన ప్రతిష్టాత్మక జాతీయ యాత్ర 'హర్ శిఖర్ పర్ తిరంగా' లో భాగంగా శనివారం గోవాలోని ఎత్తైన సోన్సోగోర్ పర్వత శిఖరాన్ని జట్టు సభ్యులతో కలిసి విజయవంతంగా అధిరోహించారు. ఈ యాత్ర యశ్వంత్ పర్వతరోహణ ప్రయాణంలో మరో మైలురాయిని సూచిస్తుంది.హర్ శిఖర్ పర్ తిరంగా అనేది భారతదేశంలోని 28 రాష్ట్రాల ఎత్తైన శిఖరాలను అధిరోహించి, ఈ అద్భుతమైన ఘనతను సాధించిన మొదటి వ్యక్తిగా నిలవాలనే దార్శనికతతో చేపట్టిన ఒక విశిష్టమైన, చారిత్రాత్మక జాతీయ యాత్ర. ఈ యాత్ర దృఢ సంకల్పానికి, జాతీయ గర్వానికి, పరిమితులను అధిగమించే స్ఫూర్తికి ప్రతీకగా నిలుస్తుంది.ఈ యాత్రలో భాగంగా భూక్య యశ్వంత్ ఇప్పటికే రాష్ట్రంలోని అనేక ప్రధాన ఎత్తైన ప్రదేశాలను విజయవంతంగా అధిరోహించారు. వాటిలో అరుణాచల్ ప్రదేశ్ గోరిచెన్ పర్వతం, మణిపూర్ మౌంట్ ఐసో (2,994 మీ), మిజోరం ఫాంగ్‌పుయి (2,157 మీ), త్రిపుర బెట్లింగ్‌చిప్ (939 మీ), అస్సాం తుమ్జాంగ్ పర్వతం (1,860 మీ), మేఘాలయ షిల్లాంగ్ శిఖరం (1,966 మీ), రాజస్థాన్ గురు శిఖర్ (1,722 మీ), ఆంధ్రప్రదేశ్ అర్మకొండ (1,680 మీ), ఒడిశా డియోమాలి (1,672 మీ)లను అధిరోహించాడు. అతను అచంచలమైన సంకల్పంతో 28 రాష్ట్రాల ఎత్తైన ప్రదేశాలన్నింటినీ పూర్తి చేసే తన ప్రయాణాన్ని కొనసాగిస్తూనే, శిఖరాన్ని అధిరోహించాలనే తన పెద్ద లక్ష్యాన్ని కూడా సాధిస్తున్నాడు. ఏడు ఖండాలలోని అత్యంత ఎత్తైన శిఖరాలు, ప్రతి శిఖరాగ్రాని గర్వంగా మోస్తున్నాయి. ఈ సందర్భంగా యువ పర్వతలవుడు యశ్వంత్ నాయక్ మాటాడుతూ ఈ యాత్ర మార్చి 28న ఉదయం 8 గంటలకు ప్రారంభమై, సుదీర్ఘమైన, శారీరకంగా శ్రమతో కూడుకున్న అధిరోహణగా నిలిచి, రాత్రి 11 గంటల ప్రాంతంలో ముగిసిందని, శిఖరాన్ని చేరుకోవడానికి సుమారు 7 గంటల సమయం పట్టిందని తెలిపారు. కఠినమైన భూభాగం, తిరుగు ప్రయాణం కారణంగా మొత్తం యాత్ర అత్యంత సవాలుగా నిలిచిందని, శిఖరానికి వెళ్లే మార్గం అత్యంత ప్రమాదకరం,కష్టతరమైనదనితెలిపారు. సరైన కాలిబాటలు, నిర్దిష్ట మార్గాలు లేకపోవడంతో అధిరోహణ అంతటా దారి కనుక్కోవడం ఒక పెద్ద సవాలుగా మారిందన్నారు. ఈ దట్టమైన అటవీ ప్రాంతం దాని గొప్ప జీవవైవిధ్యానికి ప్రసిద్ధి చెందిందని తెలిపారు. ఈ యాత్రలో ఎలుగుబంట్లు, చిరుతపులులు, నాగుపాములు, ఇతర వన్యప్రాణులు సంచరించే ప్రాంతాల గుండా చాలా జాగ్రత్తగా ప్రయాణించాల్సి వచ్చిందన్నారు. ఆ ప్రాంతం దట్టమైన వృక్షసంపద, అడవి పండ్లు, దట్టమైన అడవితో నిండి ఉండటం వల్ల ఈ యాత్రకు సహజ సౌందర్యంతో పాటు గణనీయమైన కష్టాన్ని కూడా చేకూర్చిందన్నారు. స్పష్టమైన మార్గం లేకపోవడం, దానికి తోడు నిరంతర వన్యప్రాణుల ప్రమాదం ఉండటం వల్ల అధిరోహణ రాష్ట్రంలోని ఎత్తైన ప్రదేశాలలో అత్యంత సాహసోపేతమైన, సాంకేతికంగా సవాలుతో కూడిన వాటిలో ఒకటిగా నిలిచిందని తెలిపారు. ఈ యాత్రను విజయవంతం చేయడంలో తమ అమూల్యమైన సహకారం అందించినందుకు గోవా అటవీ శాఖకు భూక్యా యశ్వంత్ తన హృదయపూర్వక కృతజ్ఞతలుతో పాటు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గోవా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అలోక్ కుమార్ (ఐపీఎస్), గోవా ప్రధాన ముఖ్య అటవీ సంరక్షణాధికారి కమల్ దత్త (పిసిసిఎఫ్), ఉత్తర గోవా డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ జిస్ వెర్కీ (ఐఎఫ్ఎస్) లు అందించిన ప్రోత్సాహానికి, సమన్వయానికి, మద్దతుకు ధన్యవాదాలు తెలిపారు. జట్టు సభ్యులు గణబా గోవింద్ గాంకర్, దీలీప్ కిర్కర్, రాజు దోయిఫుడే, నాయుడు గావకర్, జాన్‌రిచ్ ఫెర్నాండెజ్, ఉజ్వల్, రెహాన్ షేక్ లతో కలిసి శిఖరాన్ని అధిరోహించినట్లు యువ పర్వతారోహుడు భూక్య యశ్వంత్ తెలిపారు.


# నిజాంపేట్ డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో ఎంపీ పర్యటన





వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, మార్చి 29: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ సర్కిల్‌లో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో మౌలిక వసతుల లోపాలపై మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ పర్యటించి నివాసితుల సమస్యలను తెలుసుకున్నారు. తాగునీటి సమస్యకు తక్షణ పరిష్కారం చూపేందుకు బోర్లు వేయిస్తానని హామీ ఇచ్చారు. కాలనీలో పార్క్ నిర్మాణం, ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు, బస్తీ దవాఖాన నిర్మాణం, కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ఆర్టీసీ బస్సులు కాలనీ లోపలికి రాకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 9వ అంతస్తులో నీరు లోపలికి రావడం, తాగునీటి కొరత వంటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. గంజాయి సేవించి ప్రజలను ఇబ్బంది పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ, తాగునీటి సమస్య రాష్ట్రవ్యాప్తంగా ఉన్నదని తెలిపారు. కాలనీలో సుమారు 1100 కుటుంబాలు, 5000 మంది నివసిస్తున్నారని, ఒక్కొక్కరికి రోజుకు 135 లీటర్ల నీరు అవసరమైతే మొత్తం సుమారు 6.5 లక్షల లీటర్ల నీరు అవసరమవుతుందని వివరించారు. డబుల్ బెడ్‌రూమ్ భవనాలకు వాటర్ ప్రూఫింగ్ చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. జనాభా ప్రాతిపదికన ఆశా వర్కర్లు, అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, అర్బన్ హెల్త్ సెంటర్లు, ప్రైమరీ పాఠశాలలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కాలనీలో అవసరమైన షాపులు ఏర్పాటు చేసి, దోమల సమస్య నివారణకు సమీప చెరువును శుభ్రపరచాలని సూచించారు. శ్మశాన వాటిక, దేవాలయాల నిర్మాణం అవసరమని పేర్కొన్నారు. కాలనీ ప్రజలు పరస్పరం సౌహార్దంగా ఉండాలని సూచిస్తూ, తాగునీటి సమస్య పరిష్కారం కోసం తక్షణమే బోర్లు వేయిస్తానని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో నిజాంపేట్ సర్కిల్ అదనపు డీసీ రమేష్, ఏఈ ప్రవీణ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి, రాష్ట్ర మున్సిపల్ సెల్ కో-కన్వీనర్ రావుల శేషగిరి, కుత్బుల్లాపూర్ కన్వీనర్ శేఖర్ యాదవ్, మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు దాసి నాగరాజు, జిల్లా కార్యదర్శి ప్రొఫెసర్ చంద్రమౌళి, జిల్లా ఉపాధ్యక్షులు గరిగే శేఖర్, మీడియా సెల్ కన్వీనర్ సుమన్ రావు, జిల్లా అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్, జిల్లా బిల్డర్స్ సెల్ కన్వీనర్ పద్మ ప్రసాద్, బాచుపల్లి అధ్యక్షులు ప్రసాద్ రాజు, ప్రగతి నగర్ అధ్యక్షులు నరేంద్ర చౌదరి, బీజేవైఎం నాయకులు సాయి కృష్ణా రెడ్డి, స్థానిక నాయకులు గజ్జెల్లి సంతోష్, సచిన్, ఉదయ్, భూపాల్, అశోక్, నర్సింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మోర సైదయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో వారి ప్రార్థివ దేహాన్ని పూలమాలవేసి నివాళులు





- మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు

వార్త ప్రతిక :-మరిపెడ :మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం, ఉలేపల్లి గ్రామానికి చెందిన.మోర సైదయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో వారి ప్రార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను.ఓదార్చి.పరామర్శించిన.మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు వారి వెంట గ్రామ సర్పంచ్ నవ్విల్ల కలమ్మ బి వెంకన్న, ఉప సర్పంచ్ మోర చిన్న వెంకన్న, మాజీ సర్పంచ్ చిర్రబోయిన ప్రభాకర్, గొల్ల శీను, ఉప్పలయ్య, మల్లయ్య, సతీష్, నారాయణ, రాములు, తదితరులు పాల్గొన్నరు

## చిన్నారులను.ఆశీర్వదించిన మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు



వార్త ప్రతిక :-మరిపెడ :మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం, రాంపురం గ్రామానికి చెందిన.దోమల లక్ష్మణ్‌బిగౌతమి గార్ల, నిత్యబి రిషికేష్ లకు పుష్పాలంకరణ మరియు పంచ కట్టు వేడుకకు పెద్దనాగారం స్టేజి ఖఖూ గార్డెన్స్ లో హాజరై చిన్నారులను. ఆశీర్వది ంచిన. మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథా లయ సంస్థ చైర్మన్ శ్రీ గుడిపూడి నవీన్ రావు వారి వెంట. రాంపెల్లి రవి, రాంపెల్లి అబ్బయ్య, కొమ్ము చంద్రశేఖర్, రాంపెల్లి వెంకన్న, సత్తయ్య, చంద్రయ్య, ఎరగని శ్రీను, గండి మహేష్, దయాకర్, ఉపేందర్, మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం



**వార్త ప్రతిక :-మద్దిరాల :**తుంగతుర్తి.నియోజకవర్గం.మద్దిరాల మండల వివిధగ్రామాలకు చెందిన తెలంగాణ ప్రభుత్వ సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులు నలమాస నాగరాజు 45,000 పగిండ్లవెన్న 23,500 కోడిశాల ఉప్పలయ్య 3,5000 సాధు వీరయ్య పల్లపు కృష్ణమని.26,000 చెరిపల్లి సుజాత.40,000.కి రోడ్డు రవాణా శాఖ-సినిమా ఫోటోగ్రఫ మంత్రివర్యులు కోమటిరెడ్డివెంకటరెడ్డి.భువనగిరి పార్లమెంట్. సభ్యులుచా మలకిరణ్ .కుమార్ రెడ్డి ఆశీస్సులతో తుంగతుర్తి.నియోజకవర్గం.శాసనసభ్యులు మందుల.సామెల్ ఆదేశా నుసారం సూర్యాపేట జిల్లా.అధ్యక్షులు గుడిపాటి.నరసయ్య.రైతు.కమిషన్ సభ్యులు చెవిటి.వెంకన్న యాదవ్ సహకారంతో మద్దిరాల.మండల కాంగ్రెస్ పార్టీ.అధ్యక్షులు ముక్కాల అవిలమల్లు కాంగ్రెస్ పార్టీవర్కింగ్ ప్రెసిడెంట్ మార్త క్రిష్ణమూర్తి ఆధ్వర్యంలో వారికి తెలంగాణ ప్రభుత్వ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు.అందించడం జరిగింది.ఈ.కార్యక్రమంలో.మద్దిరాల గ్రామ శాఖ అధ్యక్షులు నలమాస ఉపేందర్ మద్దిరాల కాంగ్రెస్ పార్టీ ఉప సర్పంచ్ కసనబో యిన లింగమ్మ- లింగయ్య వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వమే మతం... బోరంపల్లి బాధితుడికి నిరంతర అండ

- రెండున్నరేళ్లుగా మందుల సాయం
- ప్రాణదాతగా నిలిచిన బద్దే నాయక్



**వార్త పత్రిక ప్రతినిధి అనంతపురం :**కష్టాల్లో ఉన్నవారికి చేయూతనివ్వడం మానవత్వం అని మరోసారి చాటుకున్నారు .ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్. కళ్యాణదుర్గం మండలం బోరంపల్లి గ్రామానికి చెందిన మహేంద్ర అనే వ్యక్తి తీవ్రమైన లివర్ వ్యాధితో బాధపడుతున్నాడు. పేద కుటుంబానికి చెందిన అతనికి నెలకు సుమారు రూ.12 వేల విలువైన మందులు కొనడం భారంగా మారింది.ఈ పరిస్థితిని గుర్తించిన బద్దే నాయక్ అప్పట్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ గత రెండున్నరేళ్లుగా ప్రతి నెల మందులు అందజేస్తూ బాధితుడికి అండగా నిలుస్తున్నారు. తాజాగా ట్రస్ట్ వైస్ చైర్మన్ సురేష్ కుమార్‌తో కలిసి మందులను పంపిణీ చేశారు.సొంతవాళ్లే దూరంగా ఉంటున్న కాలంలో, ఒక కుటుంబ బాధను తన బాధగా భావించి రెండేళ్లకు పైగా సాయం చేస్తున్న బద్దే నాయక్ సేవలు అమూల్యం" అని గ్రామస్తులు ప్రశంసించారు.బాధితుడు మాట్లాడుతూ, "ఈ మందులు ఆగితే నా ప్రాణం ఆగినట్టే" అని వాపోయాడు.ప్రజా సేవే లక్ష్యంగా ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు మరెంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నాయి.

## చెలిమిల శివారులో రోడ్డు ప్రమాదం

**పెబ్బేరు, మార్చి 29,** పెబ్బేరు పట్టణం చెలిమిల గ్రామ శివారులోని ఆదివారం ఉదయం హెచ్ పి పెట్రోల్ బంక్ సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఎస్ ఐ యుగేంధర్ రెడ్డి వివరాల ప్రకారం, బత్తుల కృష్ణయ్య తన భార్య వరలక్ష్మితో కలిసి మోటార్ సైకిల్‌పై కల్వరాలలో జరుగుతున్న బంధువుల కార్యక్రమానికి వెళ్తున్నారు. ఈ క్రమంలో, వారి వెనుక నుండి అతివేగంగా వస్తున్న ఋా 06ఖీజ 1728 నంబర్ గల కారు, డ్రైవర్ నిర్లక్ష్యంగా నడపడంతో కృష్ణయ్య ప్రయాణిస్తున్న మోటార్ సైకిల్‌ను ఢీకొట్టింది. దీంతో కృష్ణయ్య, వరలక్ష్మి ఇద్దరూ రోడ్డుపై పడిపోయారు. ఈ ప్రమాదంలో కృష్ణయ్య తలకు, కాళ్లకు తీవ్ర గాయాలు కాగా, వరలక్ష్మికి స్వల్ప గాయాలు అయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కృష్ణయ్య వదిన శిరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు, కారును నిర్లక్ష్యంగా నడిపిన డ్రైవర్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## రంగాపురం సమీపంలో తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం

**పెబ్బేరు, మార్చి 29:** పెబ్బేరు మండలం రంగాపురం గ్రామ శివారు కర్నూల్ మార్గంలో తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం, ఋా07ఖ+1909 నంబర్‌కు చెందిన ఒక లారీ డ్రైవర్ రహదారి మధ్యలో వాహనాన్ని ఆపి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా, హెచ్చరిక సూచనలు ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యంగా వదిలివేశాడు. ఈ సమయంలో అదే దారిలో వస్తున్న ఒక డీసీఎం వాహనం ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొట్టింది. వెంటనే డీసీఎం వెనుక వస్తున్న మియాపూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు కూడా డీసీఎంను వెనుక నుంచి ఢీకొట్టడంతో ప్రమాదం మరింత తీవ్రంగా మారింది. ఈ ఘటనలో డీసీఎం వాహనంలో ఉన్న శివ, శేఖర్ అనే వ్యక్తులు గాయపడ్డారు. వారిని సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. డీసీఎం డ్రైవర్ మధు ఇచ్చిన ఫిర్యాదు మేరకు, రహదారి మధ్యలో నిర్లక్ష్యంగా లారీ నిలిపిన డ్రైవర్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ప్రమాదం స్థానికంగా ఆందోళనకు గురి చేయగా, రహదారి భద్రతపై మరింత జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

### హైకోర్టు అడ్వకేట్ చలకాని వెంకట్ యాదవ్ ని సన్మానించిన ప్రేమ సేవా సదనం సంస్థ సభ్యులు

**యాదాద్రి భువనగిరి, మార్చి, 29:** తెలంగాణ రాష్ట్రహైకోర్టు అడ్వకేట్, హైకోర్టు మాజీ ప్రభుత్వ ప్లీడర్,సీనియర్ న్యాయవాది,పేదల పక్షపాతి, న్యాయం కోసం కొట్లాడే ప్రజల మనిషి,చలకాని వెంకట్ యాదవ్ రాష్ట్ర హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన శుభ సందర్భంగా ఆదివారం ఆలేరు ప్రేమ సేవాసదనం స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాదులో కలుసుకొనిఆయనను ఘనంగా సన్మానించారు.

# బిజెపి సిద్ధాంతాన్ని, భావజాలాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలి

**- బిజెపి రాష్ట్ర నేతలు రంజిత్ మోహన్, పో రెడ్డి శ్రీధర్, రాణి రుద్రమ**







**కరీంనగర్, మార్చి 29, :**బిజెపి సిద్ధాంతాన్ని, భావ జాలాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని బిజెపి రాష్ట్ర ప్రశిక్షణ కమిటీ సభ్యులు రంజిత్ మోహన్ రాష్ట్ర అధికార ప్రతినిధి పో రెడ్డి శ్రీధర్, రాణి రుద్రమ పిలుపు నిచ్చారు. పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ లో భాగంగా వెస్ట్, కొత్తపల్లి జోన్ , కొత్తపల్లి రూరల్ బిజెపి శ్రేణుల రెండు రోజుల శిక్షణ శిబిరం కొత్తపల్లి లోని తేజస్ డిఫెన్స్ , జూనియర్ కళాశాలలో జరిగింది. ఈ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథులుగా వక్తలుగా హాజరైన వారు మాట్లాడుతూ బలమైన బిజెపి సిద్ధాంతం తోనే నేడు పార్టీ తిరుగులేని శక్తిగా అవతరించిందన్నారు. పార్టీని బూతు స్థాయి నుండి మరింత బలోపేతం చేయడానికి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై , ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేయాలన్నారు. ఆదివారం శిక్షణ శిబిరం ముగిసిన అనంతరం పార్టీ శ్రేణులు ప్రధాని మోడీ 132 వ మన్ కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, సీనియర్ నాయకులు కన్న బోయిన ఓదెలు , గుజ్జ శ్రీనివాస్,రాష్ట్ర నాయకులు కార్పొరేటర్ వాసాల రమేష్ , జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కర చారి కొత్తపల్లి జోన్ అధ్యక్షుడు ముత్తునూరి హరీష్ రావు, వెస్ట్ జోన్ అధ్యక్షుడు జాడి బాల్ రెడ్డి, కొత్తపల్లి రూరల్ మండలాధ్య క్షుడు కుంట తిరుపతి లతో పాటు బిజెపి కార్పోరేటర్లు, సర్పంచులు, ఉపసర్పంచ్లు, వార్డు సభ్యులు మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరులో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య 7వ జిల్లా మహాసభ

**-కళాకారులు ఆట పాటలతో ప్రజల్ని చైతన్య పరచాలి**
**-అరుణోదయ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉదయగిరి.**





**యాదాద్రి భువనగిరి, మార్చి, 29** దేశంలో అభివృద్ధిని గాలికొదిలిన మోడీ పాలనకు వ్యతిరేకంగా అరుణోద య కళాకారులు తమ ఆట పాటలు,వివిధ కళా రూపాల ద్వారా ప్రజల్ని చైతన్యపరచాల్సిన అవసరం ఉందని అరుణోదయ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉదయగిరి అన్నారు.యాదాద్రి భువనగిరిజిల్లా నియోజకవర్గం కేంద్రమైన ఆలేరుపట్టణంలోని ఫ్రెండ్స్ క్ల బ్ లో ఆదివారం అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య యాదాద్రి భువనగిరి జిల్లా 7వ మహాసభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయగిరి మాట్లాడుతూ అరుణోదయ సంస్థ ఏర్పడ్డ నాటి నుండి నేటి వరకు ప్రజల కోసం తన ఆట పాటలతో,కళా రూపాలతో ముందుకు సాగుతుందని, సుబ్బారావు, పాణిగ్రాహి,కానూరి వెంకటేశ్వరరావు(తాత), అరుణోదయ రామారావు, వై. వెంకన్న, పల్సా భిక్షం లాంటి అనేక మంది కళాకారులు విప్లవ సాంస్కృతికోద్యమ నిర్మాణం కోసం కళకే అంకితమై పోరాడి అమరులయ్యారని తమ జీవితాన్ని పాటకే అంకితం చేశారని, సినిమా వాళ్ళు, బూర్జువా పార్టీలు ఎన్ని ప్రలోభాలకు గురి చేసినా వేటికీ లొంగకుండా ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక పాలనకు, సమాజంలో ఉన్న దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా పాటలు రాసి, ఒగ్గు కథలు, బుర్ర కథలు రాస్తూ,వీధి నాటకాలు వేస్తూ ప్రజలను చైతన్య పరిచారని, సారా ఉద్యమాలు, మహిళా పోరాటాలు, విద్యార్థి ఉద్యమాలు, ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్రను పోషించిం దని ఇలా ప్రతి పోరాటంలో అప్పటికప్పుడు పాటలు, కళా రూపాలతో ప్రజలను చైతన్యం చేశారని అన్నారు. ఇవాళ కళాకారులు, గాయకులు అంటే ఎవరు డబ్బులిస్తే వాళ్ల కోసం పాడేవారు,ఆడేవారుగా మారిపోయారని అన్నారు. కళ కాసుల కోసం కాదని ప్రజల కోసమని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ప్రజలకు విడమరిచి చెప్పిందని అన్నారు.ఈ దేశంలో 11 ఏళ్లుగా అధికారంలో ఉన్న మోడీ బీజేపీ ప్రభుత్వం తమ అబద్ధపు, విద్వేష పూరిత ప్రసంగాలను రాజకీయ సభల నుండి, సోషల్ మీడియా నుండి ఇవాళ సినిమా రంగానికి పాకిందని, ఇవాళ విడుదలయ్యే సినిమాలు ఆర్.ఎస్.ఎస్. వాళ్ళు ఏం చెప్తే అది తీస్తూ, చరిత్రను పక్క దారి పట్టిస్తున్నారని, దేశ అభివృద్ధి వెనక్కి వెళుతున్నా, డాలర్ తో రూపాయి ధర రోజురోజుకూ దిగజారిపోతున్నా, నిరుద్యోగం, పేదరికం పెరుగుతుంటే వీటన్నిటి నుండి ప్రజల్ని పక్కదారి పట్టించడానికి హిందూ ముస్లింలను విభజిస్తూ కాలం వెళ్లదీస్తున్నారని, ఈ ఫాసిస్టు పాలనకు వ్యతిరేకంగా అరుణోదయ కళాకారులు ఆట పాటలతో ప్రజల్ని చైతన్యపరచాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ మహాసభకు హాజరైన సిపిఐ(ఎం-ఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ మాట్లాడుతూ కళాకారులంటే కేవలం జనాల్ని వినోదపరిచే వాళ్ళే కాదని దోపిడీ,పీడనకి వ్యతిరేకంగా జరిగే పోరాటాల్లో ప్రజలను పాల్గొనేలా అరుణోదయ సాంస్కృతికంగా చైతన్యం చేసిందని అన్నారు.అరుణోదయ ఒక లక్ష్యం కోసం పనిచేస్తుందని దేశంలో జనాభాలో ఉన్న మెజారిటీ ప్రజల అశాంతికి,అసమానతలకు కారణమవుతున్న ప్రస్తుత దోపిడీ వ్యవస్థను కూల్చాలంటుందని, దాని స్థానంలో నూతన ప్రజాస్వామిక వ్యవస్థను నిర్మించే దిశగా పనిచేస్తుందని అన్నారు. అధికారంలో వున్న మోడీ ప్రభుత్వం తాను దేశాన్ని పాలిస్తున్న విషయం మర్చిపోయి, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెప్పినట్టు చేస్తూ దేశ సార్వభౌమాధికారాన్ని తాకట్టు పెడుతుందని,మన దేశ అలీన విధానాన్ని వదిలి ఇవాళ ఇరాన్ మీద అమెరికా ఇజ్రాయెల్ సాగిస్తున్న యుద్ధంలో పరోక్షంగా అమెరికాకు మద్దతు ఇచ్చాడని, ఆయిల్ నిలువలను, వనరులు,సంపదలను దోపిడీ చేయడం కోసం ఇరాన్ మీద ఆధిపత్యాన్ని చలాయించడం కోసం సాగిస్తున్న యుద్ధాలకు మూడవ ప్రపంచ దేశమైన భారత్ ఖండించకపోవడం దుర్మార్గమని, ఏ దేశానికి కూడా మరో దేశం మీద పెత్తనం చేసే హక్కు లేదని, ఇప్పటికైనా ఇరాన్ కి మద్దతుగా మన దేశ వైకరి ప్రకటించాలని డిమాండ్ చేశారు.అరుణోదయ కళాకారులుగా అమెరికా, ఇజ్రాయిల్ ల మూలంగా ప్రపంచ శాంతికి భంగం కలిగించే దుచ్ఛర్యలపై ప్రజల్ని చైతన్యం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ కే ఎం ఎస్ రాష్ట్ర అద్యక్షులు మామిడాల భిక్షపతి,జిల్లా అరుణోదయ నాయకుడు ఇక్కిరి సహదేవ్, అరుణోదయ జిల్లా అధ్యక్షులు శికిలం కుమారస్వామి, పి.డి.ఎస్.యూ జిల్లా మాజీ నాయకులు,రిటైర్డు టీచర్ పూల నాగయ్య, కల్లెపు అడివయ్య నాయకులు మారుజోడు సిద్దేశ్వర్, ఎలగందుల సిద్ధులు, ఆర్.ఉదయ్,బేజాడి కుమార్,పి.సుదర్శన్, మోతిలాల్, దార భాస్కర్, మేకల వెంకటేష్, కుమార్, మామిడాల భాను, వడ్డేపల్లి బాలరాజు, నల్ల నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# మానేరు రివర్ ఫ్రంట్ పనులను వేగవంతం చేయాలి

**- సమీక్షా సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశం**



**కరీంనగర్, మార్చ్ 29,**
కరీంనగర్ జిల్లాలోని ప్రతిష్టాత్మకమైన మానేరు రివర్ ఫ్రంట్ (ఎంఆర్ఎఫ్) ప్రాజెక్టు పనుల పురోగతిపై అసెంబ్లీ కమిటీ హాల్‌లో ఆదివారం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు,అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ?ప్రాజెక్టు ప్రస్తుత స్థితిగతులు, పెండింగ్ లో ఉన్న నిధులు, ప్రాజెక్టు పూర్తికి ఎదురవు తున్న అడ్డంకులపై మంత్రులు సుదీర్ఘంగా చర్చించారు. పనుల్లో జాప్యాన్ని నివారించి, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మరియు వివిధ శాఖల ఉన్నతాధికారులతో ప్రాజెక్టు గ్రౌండ్ రిపోర్టులపై ఆరా తీశారు. భూసేకరణ ప్రక్రియ, అంచనా వ్యయం వంటి అంశాలపై స్పష్టమైన నివేదికలు ఇవ్వాలని సూచించారు. నీటిపారుదల మరియు పర్యాటక శాఖలకు సంబంధించిన పెండింగ్ ప్రతిపాదనలను తక్షణమే సిద్ధం చేయాలని మంత్రులు ఆదేశించారు. త్వరలోనే మంత్రుల బృందం క్షేత్ర స్థాయిలో పర్యటించి మానేరు రివర్ ఫ్రంట్ పనులను స్వయంగా పరిశీలించను న్నట్లు వెల్లడించారు.కరీంనగర్ నగరాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడంలో ఈ ప్రాజెక్టు కీలకమని, దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. ?ఈ సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, ఇరిగేషన్ మరియు టూరిజం శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వయోజన నిరక్షరాస్య మహిళలకు అమ్మకు అక్షరమాల పరీక్షలు

**- డీఆర్డీఓ, మెప్మా ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా నిర్వహణ**
**- హాజరైన 12వేలకు పైగా మంది మహిళలు**



**రాజన్న సిరిసిల్ల, మార్చి 29, :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని వయోజన నిరక్షరాస్య మహిళలకు అమ్మకు అక్షరమాల కార్యక్రమం కింద పరీక్షలు నిర్వహించారు. కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశాలకు అనుగుణంగా డీఆర్డీఓ, మెప్మా ఆధ్వర్యంలో జిల్లా లోని 23,375 మంది వయోజన నిరక్షరాస్య మహిళలకు జిల్లాలోని అన్ని మండలాల్లోని గ్రామపంచా యతిల్లో "అమ్మకు అక్షరమాల" కార్యక్రమం కింద మూడు నెలల పాటు పుస్తకాలు అందజేసి, పాఠాలు బోధించారు. బోధన పూర్తి కాగా, జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీల్లో ఆదివారం వయోజన నిరక్షరాస్య మహిళలకు ఐకేపీ అధికారులు, సిబ్బంది పరీక్షలు నిర్వహించారు. మొత్తం 12,856 మంది పరీక్షలు రాశారు. వయోజన మహిళలు బోధన సద్విని యోగం చేసుకొని.. పరీక్షలకు హాజరయ్యారు. కార్యక్రమం లో ఐకేపీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సోమవారం, మార్చి 30, 2026 | వార్తపత్రిక జాతీయ తెలుగు దినపత్రిక | 8

# భూ బదలాయింపుపై హౌజ్‌కమిటీ వేయాలి.. ఎమ్మెల్యే దానం నాగేందర్ డిమాండ్



**హైదరాబాద్, మార్చి 29:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో గందరగోళ నెలకొంది. సభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టి, పోడియం వద్దకు దూసుకెళ్లి నినాదాలు చేశారు. సమావేశాల్లో భాగంగా మాజీ మంత్రి, ప్రస్తుత ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ చేసిన వ్యాఖ్యలు పెను సంచలనం సృష్టిస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ కేటాయింపులపై ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను లక్ష్యంగా చేసుకొని ఆయన చేసిన ఆరోపణలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.నా సొంత భూమినే కంపెనీకి ఇచ్చారు..ఎమట?మ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ.. 'నా సొంత భూమిని కేటీఆర్ ఒక ప్రైవేట్ కంపెనీకి కట్టబెట్టారు. ఆ సమయంలో అధికారంలో చేతిలో ఉండటంతో నేను తీవ్రంగా నష్టపోయాను. నేను హైదరాబాద్‌లో పుట్టి పెరిగినప్పటికీ, అప్పుడు ఏమీ చేయలేక నోరు మూసుకోవాల్సి వచ్చింది. భూ బదలాయింపుల్లో జరిగిన అక్రమాలను వెలికితీయడానికి ప్రభుత్వం తక్షణమే హౌజ్ కమిటీ వేయాలని డిమాండ్ చేస్తున్న. ఈ అక్రమాలకు సంబంధించిన అన్ని ఆధారాలు, పత్రాలు నా వద్ద ఉన్నాయి. ప్రభుత్వం కోరితే వాటిని సమర్పించడానికి నేను సిద్ధంగా ఉన్నా. నేను వ్యక్తిగతంగా ఎంత నష్టపోయానో నాకు మాత్రమే తెలుసు. ఇవన్నీ బయటకు రావాల్సిన అవసరం ఉంది.రూ. 200 కోట్ల విలువైన భూమి కబ్జా చేశారు..వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. 'హన్మకొండలో సుమారు రూ.200 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ పేరుతో అక్రమంగా దక్కించు కున్నారు. గత ప్రభుత్వ హయాం లో అధికార దుర్వినియోగానికి ఇది పరాకాష్ట. నా ఆరోపణలు నిరూపిం చకుంటే 48గంటల్లో పదవికి రాజీనామా చేస్తా. బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ భూ దోపిడీపై హౌజ్ కమిటీ వేయాలి. అక్రమంగా నిర్మించిన పార్టీ కార్యాలయాల విషయంలో కఠినంగా వ్యవహరించి, బాధ్యులను చట్టం ముందు నిలబెట్టాలి' అని అన్నారు.లక్షల దోచుకున్నారు. తెలంగాణ అసెంబ్లీ వేదికగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'గత పదేళ్ల కాలంలో జరిగిన భూ కేటాయింపుల్లో భారీ అక్రమాలు జరిగాయి. లక్షల ఎకరాలు ప్రభుత్వ భూములను దోచుకున్నారు. ఇప్పుడు నీతులు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. అప్పట్లో అధికారాన్ని అడ్డం పెట్టుకొని కంపెనీల యజమానులను బెదిరించారు. వారి వద్ద ఉన్న విలువైన భూములను బలవంతంగా బదలాయించు కున్నారు. ఇదొక వ్యవస్థీకృత దోపిడి. బాలానగర్ ప్రాంతంలో జరిగిన భూ అక్రమాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి' అని అన్నారు.

## చికెన్ ప్రియులకు బిగ్ షాక్.. ఏప్రిల్ 1 నుంచి




**హైదరాబాద్, మార్చి29:** తెలంగాణ రాష్ట్రంలో మాంసం ప్రియులకు కష్టకాలం వచ్చిపడింది. తెలంగాణ రాష్ట్ర చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ తీసుకున్న నిర్ణయం మాంసం ప్రియులకు బిగ్ షాక్ ఇచ్చింది. గత కొంత కాలంగా ఫౌల్ట్రీ కంపెనీలు ఏకపక్ష నిర్ణయాలు తీసుకొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్న?న్నారు. తమకు ఇచ్చే కమీషన్, మార్జిన్ ను భారీగా తగ్గించడాన్ని నిరసిస్తూ ఏప్రిల్1వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా చికెన్ షాపులను మూసివేయాలని నిర్ణయం తీసుకున్నారు. నగర వ్యాప్తంగా దీనికి సంబంధించిన పోస్టర్లు వెలిశాయి. తగ్గించిన మార్జిన్‌ను తిరిగి సవరించి, తమకు న్యాయం చేసే వరకు షాపులు తెరిచేది లేదని స్పష్టం చేశారు.చికెన్ షాపులు మూసివేయడంతో ప్రత్యామ్నాయం చూసుకునే పనిలో పడ్డారు. ముందుగానే చికెన్ కొని ఫ్రిజ్‌లో స్టాక్ చేసుకుంటున్నారు. చికెన్ ఎక్కువ రోజులు నిల్వ ఉండేలా పచ్చళ్లు పెట్టుకుంటున్నారు. చికెన్ షాపులు ఎక్కువ రోజులు మూసివేస్తే గ్రామీణ ప్రాంతాల్లో నాటు కోళ్ళతో పాటు కోడిగుడ్లు, మాంసం, చేపలకు డిమాండ్ పెరిగే అవకాశం ఉందంటున్నారు. ఇటీవల కాలంలో మాంసం ధర వెయ్యి రూపాల వరకు పెరిగిపోవడంతో, చాలా మంది చికెన్ వైపే మొగ్గు చూపుతున్నారు. ఇంట్లో చుట్టాలు వచ్చినా, చిన్న చిన్న ఫంక్షన్లు ఉంటే చికెన్‌కే ప్రాధాన్యత ఇస్తుంటారు. అందుకే చికెన్ షాపులు మూసివేయడం చికెన్ ప్రియుకు ఇబ్బంది పెట్టే విషయం అంటున్నారు. ఈ మూడు రోజుల్లో చికెన్ ఏ రేంజ్‌లో అమ్ముడు పోతుందో ప్రత్యేకంగా చెప్పనక్కర లేదు.

## మమ్మల్ని తొక్కుతామన్నాడు.



**హైదరాబాద్,** అసెంబ్లీని కాంగ్రెస్ ఇష్టానుసారంగా నడిపిస్తుందని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మండిపడ్డారు. అక్రమ మైనింగ్‌పై హరీశ్‌రావు సభ దృష్టికి తీసుకొచ్చారని.. దానిపై హౌస్ కమిటీ వేయాలని కోరామని తెలిపారు. మేం హౌస్ కమిటీకి డిమాండ్ చేస్తే సీబీ సీఐడీ విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి అన్నారని తెలిపారు. మా డిమాండ్‌ను పక్కదారి పట్టించేందుకు ప్రభుత్వం యత్నించిందని మండిపడ్డారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. పొంగులేటి అంశంపై సభాసంఘం వేయాలని డిమాండ్ చేశామని తెలిపారు. సభాసంఘం అంశాన్ని వదిలేసి సీఎం కులాల ప్రస్తావన తీసుకొచ్చారని పేర్కొన్నారు. కడియం, దానం ఏ పార్టీ సభ్యులని వారికి మాట్లాడే అవకాశం ఇచ్చారని ప్రశ్నించారు. మీరు ఏ పార్టీ వారో చెప్పాలని కౌశిక్ రెడ్డి అడిగారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో అసెంబ్లీలో ఏ కమిటీలు లేవని తలసాని తెలిపారు. స్పీకర్‌ను దళితుడుఅని మేం ఎప్పుడూ భావించలేదని అన్నారు. ఉన్నతమైన వ్యక్తిగానే స్పీకర్‌ను గౌరవించామని పేర్కొన్నారు. మా డిమాండ్‌పై నిరసన తెలియజేస్తుంటే, అటెన్షన్ డైవర్ట్‌లో భాగంగా కులాలకు అంటగట్టే ప్రయత్నం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేశాడని తెలిపారు. నా వెంట్రుక పీకలేరని కడియం శ్రీహరి వ్యవహారశైలి ఉందన్నారు. సబ్ ఆర్డర్ లేనప్పుడు అనేక అంశాలు జరుగుతుంటాయని చెప్పారు. భట్టి విక్రమార్క అంటే బీఆర్ఎస్‌కు గౌరవమని తెలిపారు. ఆనాడు భట్టి విక్రమార్క పాదయాత్ర చేశాడని ముఖ్యమంత్రి గుర్తుచేశాడని.. భట్టి విక్రమార్కను ముఖ్యమ ంత్రి చేయొచ్చు కదా అని ప్రశ్నించారు. సభలో అధికార పార్టీ సభ్యుల చేత బీఆర్ఎస్ ను తిట్టించారని తెలిపారు. వెనుకబడి తరగతుల పద్దుల విషయంలో చర్చపై వాస్తవాలు బయటకొస్తాయనే డైవర్షన్ పాలిటిక్స్ ఏస్తున్నారని మండిపడ్డారు. వెనుకబడిన తరగతుల సంక్షేమానికి వేల కోట్లు పెడుతున్నామని చెప్పి, వద రూపాయల ఖర్చు చేయలేదని తెలిపారు.

## ఆదిలాబాద్, నాగార్జునసాగర్‌లలో ఎయిర్‌పోర్టులు – మామునూరు విమానాశ్రయం ప్రారంభం అప్పుడే!



**హైదరాబాద్, మార్చి 29:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్ గతవారం ఆమోదించిన ఉడాన్ 2.0 ద్వారా రెండు తెలుగు రాష్ట్రాలకు విస్తృత ప్రయోజనాలు కలగనున్నాయని కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఈ పథకం కింద ఇప్పటికే ఉన్న ఎయిర్‌స్ట్రిప్‌లను ఎయిర్‌పోం ్టలుగా అభివృద్ధి చేసే వీలున్నందున తెలంగాణ రాష్ట్రంలోని నాగార్జునసాగర్‌లలో కొత్త విమానాశ్రయాలు నిర్మించేందుకు వీలుకలుగుతుందని చెప్పారు. కర్నూలు, కడప ఎయిర్‌పోర్టుల నుంచి ఢిల్లీ, ఇతర నగరాలకు విమాన సర్వీసులు ప్రారంభించేందుకు ఈ పథకం ఉపయోగపడుతుందని వివరించారు. ఢిల్లీ సమీపంలోని నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభించిన సందర్భంగా ఆయన శనివారం రాత్రి తన నివాసంలో కొత్తగా ఏర్పాటు చేయబోవు విమానాశ్రయాలకు సంబంధించి పలు వివరాలు తెలిపారు.ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు సంబంధించి : ప్రస్తుతం కేంద్ర రక్షణశాఖ ఆధీనంలో ఉన్న ఆదిలాబాద్ ఎయిర్‌ఫోర్స్ ఎయిర్‌స్ట్రిప్‌ను తాము స్వాధీనం చేసుకోబోమని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. మిగిలిన భూమిని సేకరించి అందులో ఎయిర్‌పోర్ట్‌ను నిర్మిస్తామని వెల్లడించారు. బేగంపేట ఎయిర్‌పోర్టు రన్‌వే కింద ట్రాఫిక్ టన్నెల్‌నకు అనుమతివ్వడానికి తమకు అభ్యంతరం లేదని రామ్మోహన్ నాయుడు అన్నారు. అందుకు అవసరమైనటువంటి ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తే తాము అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉడాన్ 2.0 ద్వారా కేటాయించిన రూ.28 వేల కోట్లలో రూ.12 వేల కోట్లు 100 ఎయిర్‌పోర్టుల అభివృద్ధికి వినియోగిస్తామని రామ్మోహన్ నాయుడు చెప్పారు. 200 హెలిపోర్టుల నిర్మాణానికి రూ.3,500 కోట్లు ఖర్చు చేయనున్నామని వెల్లడించారు. మరో రూ.10వేల కోట్లు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కింద విమానయాన సంస్థలకు ఇవ్వనున్నట్లుగా తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని భోగాపురం కొత్త విమానాశ్రయం, విజయవాడలో విస్తరించిన విమానాశ్రయం రెండూ జూన్‌కల్లా అందుబాటులోకి వస్తాయని ఆయన వివరించారు. జూన్‌లో మామునూరు శంకుస్థాపనకు ఏర్పాట్లు : తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ సమీపంలోని మామునూరు విమానాశ్రయ దస్త్రం ప్రస్తుతం అంతర్‌మంత్రిత్వశాఖల సంప్రదింపుల దశలో ఉంది. ఈ ఎయిర్?పోర్టులో భాగస్వామ్యం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతోంది. కానీ ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్మించే ఎయిర్‌పోపై ఎంబ్రాయిర్ అనే సంస్థ రెండు మూడునెలల్లో నిర్ణయం తీసుకోనుంది. 2028 చివరినాటికి దేశంలో తయారుచేసిన తొలి విమానాన్ని బయటికి తీసుకురావాలన్నది ఆ సంస్థ ఉద్దేశమని రామ్మోహన్‌నాయుడు వెల్లడించారు.ఎయిర్ పోర్ట్ అభివృద్ధికి గ్రీన్‌సిగ్నల్ : ఓరుగల్లు నగరంలో మామునూరు ఎయిర్?పోర్టు అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం విదితమే. శంషాబాద్ విమానాశ్రయం నుంచి 150 కిలోమీటర్ల పరిధిలో మరో విమానాశ్రయం ఉండకూడదని గతంలో జీఎంఆర్ సంస్థతో ఒప్పందం ఉంది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రి రామ్మోహన్? నాయుడు జీఎంఆర్ సంస్థతో ప్రత్యేకంగా చర్చలు జరిపారు. ఈ విషయం తర్వాత మామునూరుకు జీఎంఆర్ సంస్థ అంగీకారం తెలిపింది. నిర్మాణ పనులను చేపట్టాలని ఎయిర్ పోర్ట్ అథారిటీని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఆదేశించారు.అభివృద్ధికి దోహదం : విమానాశ్రయం ఏర్పాటు అంశం ఒక్కో దశ దాటుతూ పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయి. ఇప్పటికే ఓరుగల్లు రింగు రోడ్డు ప్రాజెక్టుల విషయంలో కదలిక వచ్చింది. ఉత్తర తెలంగాణలో పెద్ద నగరంగా ఉన్న ఈ ప్రాంతంలో విమాన ప్రయాణ సౌకర్యం అందుబాటులోకి వచ్చినట్లయితే రవాణా రంగం మరింత అభివృద్ధి సాధించటానికి దోహదం చేస్తుందని స్థానికులు చెబుతున్నారు. శివారు ప్రాంతాల్లో భూముల ధరలు పెరగటం, పలు మార్గాల్లో వ్యాపార సంస్థలు విస్తరించటం లాంటివాటి ద్వారా ప్రత్యక్ష్యంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి. దీంతో వాణిజ్యపరంగా వరంగల్ వృద్ధి చెందుతుందనే అభిప్రాయం స్థానికుల నుంచి వ్యక్తమవుతుంది.

# ఈ 19 కుంభకోణాలపై విచారణ జరిపించాలి : సీఎం రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ లేఖ



**హైదరాబాద్, మార్చి 29:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ శాసనస భాపక్షం లేఖ రాసింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతి కుంభకోణాలపై విచారణ జరపాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆ లేఖలో డిమాండ్ చేశారు. అవినీతి, కుంభకోణాలపై సభా సంఘం లేదా సిట్టింగ్ జడ్జితో పాటు మరో 19 అంశాలపై విచారణ చేయించాలని పేర్కొ న్నారు. విచారణ నిష్పక్షపాతంగా జరగాలంటే ఆరోపణలు ఎదుర్కొంటున్న మంత్రులతో సహా ఇతర ఎమ్మెల్యేలు పదవులకు రాజీనామా చేయాలని బీఆర్ఎస్ శాసనసభాపక్షం సభ్యులు డిమాండ్ చేశారు.అవినీతి, కుంభకోణాలపై లేఖ రాస్తే విచారణ జరుపుతామని శాసనసభలో స్వయంగా సీఎం ప్రకటించారని, కాంగ్రెస్ పాలనలో జరిగిన కుంభకోణాల వివరాలు అందిస్తున్నామని ఆ లేఖతో పేర్కొన్నారు. మాటపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఈ కుంభకోణాలపై వెంటనే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి, ఇందులో ప్రమేయం ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజాధనాన్ని రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ విచారణ కోరుతున్న 19 అంశాలు ఇవే :సివిల్ సప్లై స్కామ్ అమృత్ టెండర్ల స్కామ్ కేఎల్ఎస్ఆర్ స్కామ్ నైనీ కోల్ బ్లాక్ -- సింగరేణి స్కామ్ సింగరేణి ఓబీ స్కామ్ సోలార్ పవర్ స్కామ్ ఎన్టీపీసీ థర్మల్ పవర్ స్కామ్ హెచ్‌సీయూ భూముల స్కామ్ గచర్ల ల్యాండ్ స్కామ్ కోటి ఎకరాల భూమి నిషేధిత జాబితా స్కావ్ఎక్సైజ్ మైక్రో బ్రూవరీ స్కామ్‌హామ్ రోడ్స్ స్కామ్ టీడీఆర్ స్కామ్ యంగ్ ఇండియా స్కూల్స్ స్కామ్ ఫోర్త్ సిటీ స్కామ్ హిల్ టీపీ స్కామ్‌అక్రమ మైనింగ్ స్కామ్ డెక్కన్ సిమెంట్స్ స్కామ్ మంచి రేవుల దేవాదాయ భూముల కుంభకోణంసిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి : అంతకుముందు రాఘవ కన్‌స్ట్రక్షన్స్ వ్యవ హారంపై సభా సంఘం వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అక్రమ మైనింగ్ చేస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని వెంటనే బర్తరఫ్ చెయ్యాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్?లోని గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన చేపట్టారు. ఆ పార్టీ నేతలు హరీశ్?రావు, కేటీఆర్ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. శాసనసభ సమావేశాలకు వెళ్తూ ప్లకార్డులు ప్రదర్శించి ఆందోళనకు దిగారు. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అక్రమాలపై ఆధారాలతో సహా బయట పెట్టామని, అవినీతి మంత్రిపై హౌస్ కమిటీ వెయ్యాలని, అవసరమైతే సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.అక్రమ మైనింగ్‌కు పాల్పడిన ఇతర సంస్థలపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో, రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌పై ఎందుకు అలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. తప్పుచేయకపోతే భయమెందుకని నిలదీశారు. ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో చూసి, దిగి రాకపోతే గవర్నర్‌ను కలిసి చర్యలు తీసుకో వాలని అడుగుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి కుటుంబాన్ని ఎందుకు కాపాడాలని ప్రయత్నం చేస్తున్నారని ప్రశ్నించారు. మెట్రో భూముల అంశంపై ప్రభుత్వ చర్యలను కేటీఆర్ తప్పుబట్టారు. కాంగ్రెస్ అడ్డగోలు పాలనపై బీజేపీ మద్దతు ఇస్తున్నట్లు ఉందని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిపై పోరాటం కొనసాగిస్తామని కేటీఆర్ తేల్చిచెప్పారు "రాఘవ కన్‌స్ట్రక్షన్స్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దూరపు బంధువులది అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటున్నారు. ఒప్పుకున్నారు. ముఖ్యమంత్రి వాటా ఉన్నం దుకు చర్య తీసుకోవడం లేదా మంత్రి పొంగు లేటి శ్రీనివాస్‌రెడ్డిని బర్తరఫ్ చేయాల్సిందే. రాష్ట్ర ప్రభుత్వం దిగిరాకపోతే గవర్నర్‌ను కలుస్తాం. గవర్నర్‌ను కలిసి పొంగు లేటిని బర్తరఫ్ చేసి చర్యలు తీసుకోవాలని కోరతాం" – కేటీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే.

## ఎన్ని విచారణలు వేసినా.. ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటాం



**హైదరాబాద్,** అసెంబ్లీలో తమకు మైక్ ఇవ్వడం లేదని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. మైక్ ఇచ్చినా కూడా కట్ చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం లేదని విమర్శించారు. జీరో అవర్‌ను గంటలు గంటలుగా నడిపిస్తున్నారని తెలిపారు. ఎన్ని ప్రశ్నలు లేవనెత్తినా సూటిగా సమాధానం ఇవ్వడం లేదని సబితా ఇంద్రారెడ్డి అన్నారు. కాంగ్రెస్ చేసిందేంటో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలకు కాంగ్రెస్ ఏం చేయలేక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని మండపడ్డారు. చాలా కుంభకోణాలు బయటపెడితే సమాధానం ఉండదని అన్నారు. అక్రమ మైనింగ్‌ను హరీశ్‌రావు సభ దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. మైనింగ్‌ను సీజ్ చేయకుండా నోటీసులు ఇవ్వమేంటని ప్రశ్నించారు. తప్పు చేయనప్పుడు కాంగ్రెస్‌కు భయమెందుకు అని అడిగారు. ప్రభుత్వ అవినీతిని సభలో ప్రస్తావిస్తున్నామని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. మైనింగ్ అక్రమాలపై ప్రభుత్వం నుంచి స్పందన రావడం లేదని అన్నారు. చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు.ప్రతిపక్షంగా ప్రజల సమస్యలు ఎత్తి చూపిస్తామని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. కులాన్ని తీసుకొచ్చి మాట్లాడే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. సీతక్కను ఏమని అవమానించామని ప్రశ్నించారు. రైతుబంధు, యూరియా, నీళ్లు వస్తలేవని అడగొద్దా అని నిలదీశారు. అసెంబ్లీలో ప్రజల సమస్యలే కదా మాట్లాడేదని అని అడిగారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా 7,624 కేసుల పరిష్కారం

ఈ నెల 28న నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా కేసులను వేగవంతంగా పరిష్కరించడంలో పోలీసు శాఖ, న్యాయవిభాగం, ఇతర సంబంధిత శాఖల సమన్వయంతో విశేష ఫలితాలు వచ్చాయని నల్గగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే ప్రధాన లక్ష్యంగా ఈ లోక్ అదాలత్ నిర్వహించామని పేర్కొన్నారు. ఇందులో మొత్తం 7,624 కేసులు విజయవంతంగా వెల్లడించారు.జాతీయ లోక్ అదాలత్ వంటి కార్యక్రమాలు ప్రజలకు త్వరిత న్యాయం అందించడంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయని శరత్ చంద్ర పవార్ తెలిపారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న చిన్నచిన్న కేసులను పరస్పర అవగాహనతో, చట్టబద్ధంగా పరిష్కరించడం ద్వారా కోర్టులపై భారం తగ్గించడంతో పాటు, ప్రజల సమయం, ఖర్చు కూడా ఆదా అవుతుందని అన్నారు.

ప్రజలు తమ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవడం వల్ల దీర్ఘకాలిక న్యాయ ప్రక్రియల నుంచి విముక్తి పొందగలరని తెలిపారు. భవిష్యత్తులో నిర్వహించే లోక్ అదాలత్ కార్యక్రమాల్లో కూడా ప్రజలు చురుకుగా పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బంది, న్యాయవాదులు, సంబంధిత శాఖల ప్రతినిధులు సమన్వయంతో పనిచేయడం వల్లే ఈ స్థాయిలో కేసుల పరిష్కారం సాధ్యమైందని చెప్పారు.

## హరీశ్‌తో జాగ్రత్తగా ఉండాలని కేటీఆర్‌కు సీఎం సలహా: బండి సంజయ్



**హైదరాబాద్, మార్చి 29:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో సీఎం రేవంత్ రెడ్డి కుమ్మక్కైయ్యారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన ఆరోపణలు చేశారు. అందుకే కేటీఆర్‌పై ఉన్న అవినీతి కేసుల జోలికి సీఎం రేవంత్ రెడ్డి పోవడం లేదని ఆరోపించారు. కల్వకుంట్ల కవిత, కేటీఆర్‌లకు సయోధ్య కుదుర్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి మధ్యవర్తి పాత్ర పోషిస్తున్నరని వ్యంగ్యంగా అన్నారు. హరీశ్ రావును మాత్రమే లక్ష్యంగా చేసుకుని కాళేశ్వరంలోని కొంత భాగం అవినీతిపై మాత్రమే మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. కాళేశ్వరంలో జరిగిన రూ.లక్ష కోట్ల అవినీతిపై విచారణ జరిపితే మొత్తం బండారం బయుపటపడుతుందనే భయంతోనే అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డ అవినీతిపైనే విచారణకు పరిమితం అయ్యారని విమర్శించారు.ఆదివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఈ సందర్భంగా అసెంబ్లీలో కాళేశ్వరం అంశంపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించగా ఆయన పైవిధంగా స్పందించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కు రాజకీయాలు నడిపిస్తున్నాయని ఆరోపించారు. రేవంత్ రెడ్డి, కేటీఆర్ ఇద్దరూ ఒక్కటేనన్నారు. హరీశ్ రావుతో జాగ్రత్తగా ఉండాలని కేటీఆర్‌కు సీఎం రేవంత్ సలహా ఇస్తున్నారని చెప్పారు. కాళేశ్వరంతోపాటు హరీశ్‌పై ఉన్నంత పగ కేటీఆర్‌పై సీఎం రేవంత్‌కు లేదని తెలిపారు. అందుకే ఈ ఫార్ములా రేసులు, డ్రగ్స్, ఫాంహౌస్ కేసులపై సీఎం రేవంత్ మాట్లాడటం లేదని గుర్తుచేశారు. కేటీఆర్‌పై రేవంత్ చాలా ప్రేమ ఒలకపోస్తున్నాడని వ్యంగ్యంగా అన్నారు. భవిష్యత్తులో బీఆర్ఎస్‌తో కలిసి పోటీ చేయాలని సీఎం రేవంత్ భావిస్తున్నారని జోస్యం చెప్పారు. నూరు శాతం కేటీఆర్, రేవంత్ రెడ్డి ఒక్కటేనని బల్లగుద్ది స్పష్టం చేశారు.కేసీఆర్‌పై ఉన్న కోపం కూడా రేవంత్‌కు పోయిందన్నారు. ఇద్దరి మధ్య డీల్ కుదిరిందని చెప్పారు. అందుకే హరీశ్‌ను మాత్రమే లక్ష్యంగా చేస్తున్నారే తప్ప కేటీఆర్ గురించి మాట్లాడటం లేదని వివరించారు. అందుకే ఆలోచించుకోవాలంటూ హరీశ్‌కు సూచించారు. కేటీఆర్, రేవంత్ రెడ్డి ఒక్కటా? కాదా? అనేది ఆయనే తేల్చుకోవాలంటూ హరీశ్‌కు హితవు పలికారు.కాళేశ్వరంపై మాత్రమే సీబీఐ విచారణ జరపాలని సీఎం రేవంత్ రెడ్డి కోరుతున్నారని పేర్కొన్నారు. మరి మిగతా అవినీతి కేసుల పరిస్థితి ఏమిటి? పోనీ కాళేశ్వరంపై విచారణ జరపాలని భావిస్తే... లక్ష కోట్ల రూపాయలకుపైగా అవినీతి జరిగిందని రేవంత్ రెడ్డే చెప్పారు కదా? మరి సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డకు సంబంధించి రూ.9 వేల కోట్ల అవినీతిపైనే సీబీఐ విచారణ జరపాలని ఎందుకు పట్టుపడుతున్నట్లు? అంటూ సందేహం వ్యక్తం చేశారు. అందులోనే హరీష్ పాత్ర ఉన్నట్లు సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారన్నారు.

Edited,Printed,Published and Owned by Mare Chinnababu , Printed at sravanthi prienters , Rtc Cross Roads ,Hyderabad - 500020. Published at House No : 223 , Gajula Ramaram , Road 1, Hyderabad - 500020, Telangana. Editor : Mare Chinnababu , (TGTEL/33/B45017) e-mail : vaarthapatrika@gmail.com , Cell : 9490617567 , 99081 21111